నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
శనివారం 01, మార్చి 2025
8 పేజీలు




## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం



5 లో..

# పంచాయితీ ఏది(నీ) నీతి



2 లో..

- ఏళ్ళతరబడి ఇంటినంబర్లు రాక ఇబ్బందులు
- సాధ్యబైనామా ఉన్న తప్పని కష్టాలు
- తలలు పట్టుకుంటున్న కార్యదర్శులు
- పేరు మార్పుపై నోరు మెదపని ప్రభుత్వం
- పంచాయతీ ఆదయానికి గండ
- అన్ని ఉన్న అగచాట్లు తప్పట్లేదు



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- అన్ని ఉన్న అల్లుడి నోట్లో శనిలా మారింది గ్రామ పంచాయతిల్లో ప్రజల ప్రస్తుత పరిస్థితి. తమ భూముల్లో నిర్మించుకున్న ఇళ్లకు ఎళ్లతరబడి ఇంటినంబర్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 23 మండలాలు, 481 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాలిటీలు గా విభజించారు. సుమారు 11 లక్షలకు పైగా జనాభా కలిగిన ప్రాంతం. దీనిలో 3వ వంతు జనాభా గ్రామాల్లో నివసించె వారే ఎక్కువగా వున్నారు. వీళ్ళల్లో చాలా ఏళ్ళ తరబడి ఇంటి నంబర్లు రాక అవస్థలు పడుతున్నవారి సంఖ్య ఎక్కువగా కామపడుతుంది. ఈ - పంచాయతీ ఆన్‌లైన్ పోర్టల్ నుంచి కొత్త ఇంటినంబర్ల నమోదుకు సంబంధించిన ఎడిట్ ఆప్షన్ 2020లో తొలగించడంతో కొత్తగా ఇంటి నంబర్ నమోదుకు అవకాశం లేకుండా పోయింది. అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా యజమానులకు ఇంటినంబర్ లభించడంలేదు. దీంతో గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం



2 లో..

కొత్తగూడెం క్రైమ్, సూర్య మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంలోని కూలీలైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ ను ఏసీబీ అధికారులు శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. కరాటే శిక్షణ కోసం ప్రభుత్వ మంజూరు చేసిన రూ 30 వేల డబ్బులను సదరు మహిళ కరాటే శిక్షకురాలు రాధికకు ఇవ్వడానికి రూ.20 వేల లంచం అడిగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ మహిళ శిక్షకురాలు ఏసీబీ అధికారులను సంప్రదించినట్లు సమాచారం.

## 30 రోజుల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2 లో..

ఖమ్మం , సూర్య బ్యూరో (ఫిబ్రవరి- 28)- 30 రోజుల్లో పెండింగ్ లో ఉన్న 70 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్.ఆర్.ఎస్. పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..

## యస్.బి.ఐ.టి. లో ఆలోచింపజేసిన జిల్లా స్థాయి ఐడియాథాన్

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ఇంటర్ పరీక్షలు, ఎల్.ఆర్.ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ లు



8 లో..

# పంచాయతీ ఏది (నీ) నీతి...!

మొదటి పేజీ తరువాయి

**– తలలు పట్టుకుంటున్న కార్యదర్శులు:**
ఈ–పోర్టల్‌ను తొలగించిన గత తెలంగాణ ప్రభుత్వం కనీస సమాచారం కూడా గ్రామ కార్యదర్శులకు అందించలేదు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులకు సమాధానం ఇవ్వలేక, అనుమతులు లేకుండానే నిర్మాణం చేపడుతున్న నిర్మాణాలను ఆపలేక గ్రామ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు.

**– సాధబైనామా ఉన్న తప్పని కష్టాలు:**
గ్రామీణ ప్రాంతాల్లో సాదా బైనామాల (రిజిస్ట్రేషన్ లేకుండా కేవలం కాగితాలపై రాసుకోవడం) ద్వారా వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు క్రయ విక్రయాలు కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నాయి. అయితే ఇలా అమ్మిన, కొన్న భూములపై క్షేత్రస్థాయిలో హక్కులే తప్ప చట్టబద్ధమైన హక్కులు లభించవు. ఈ చట్టబద్ధమైన హక్కుల కల్పన (క్రమబద్ధీకరణ) కోసం 2020లో ప్రభుత్వం రైతుల నుంచి, ఇంటి యజమానుల నుండి దరఖాస్తులు స్వీకరించింది. అయితే 2020 అక్టోబర్ 30 నుంచి కొత్త రెవెన్యూ చట్టం అమల్లోకి వచ్చినందున దరఖాస్తు ప్రక్రియను ఆ ఏడాది నవంబర్ 10 వరకు పొడిగించింది. అయితే అక్టోబర్ 29లోపు తెలంగాణ వ్యాప్తంగా 2.24 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు అంటే 12 రోజుల్లో మరో 7 లక్షల దరఖాస్తుల వరకు వచ్చాయి. కానీ ఈ దరఖాస్తులను పరిష్కరించే క్రమంలో న్యాయపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పవచ్చు .

**– పేరు మార్పుపై నోరు మేదపని ప్రభుత్వం:**
తాతల, తండ్రుల నుంచి సంక్రమించిన ఆస్తిలో ఉంటు వారసత్వంగా వస్తున్న వారి సంతానానికి బదిలీ చేయడానికి కూడా వీలు లేకుండా ఉంది ప్రస్తుత పంచాయతీ పరిస్థితి. ఇద్దరు ముగ్గురు సంతానం కలిగిన కుటుంబాలు వారి వారసులకు పేర్లకు మార్చాలన్నా ఇబ్బంది పడవలసి వస్తుందని గ్రామాల్లోని ప్రజలు వాపోతున్నారు. ఏళ్ళ తరబడి ఉంటున్న మా స్థలాల్లో మాకు హక్కు లేకుండా చేస్తూ ఇన్ని ఇబ్బందులు కల్పిస్తున్న ప్రభుత్వ తీరుపై కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**– పంచాయతీ ఆదయానికి గండి:**
2020 నుండి ఏర్పడిన కొత్త చట్టాలను కొందరు లెక్కచేయకుండా తమ ఇష్టారీతిగా ఇళ్ళు నిర్మాణం చేసుకొని నివసిస్తున్నారు. వారివలన పంచాయతీకి చెందాల్సిన పన్నులు, పర్మిషన్ లకు చెల్లించవలసిన నగదును చెల్లించకపోడవం గ్రామ పంచాయతీ ఆదా యానికి గండి పడినట్లే అవుతుంది.

**– అన్ని ఉన్న అగచాట్లు తప్పట్లేదు:**
గతంలో ఇంటి స్థలాలను గ్రామ కార్యదర్శి సర్వే జరిపి, విచారణ చేసి, తాత్కాలిక ఇంటినంబర్ ఇచ్చేవారు. గత ప్రభుత్వ అసమగ్రంగా జరిపిన సర్వేతో స్థల యజమానులకు సమస్య తలెత్తింది. ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకుంటే లింక్ డాక్యుమెంట్‌లు లేకపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అన్ని సక్రమంగా ఉంటే కొలతలు తప్పులతడకతో ఉండడంతో సమస్య తలెత్తుతుంది. ఈ–పంచాయతీ ఆన్‌లైన్ పోర్టల్‌లో కొలతలు సరిదిద్దేందుకు వీలుగా ఉంటే ఎడిట్ ఆప్షన్ తొలగించడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. గతంలో జిల్లా వ్యాప్తంగా గ్రామాల నిర్మాణాలకు కేటాయించిన స్థలాలను ఈ పేర్లతో రెవెన్యూ రికార్డుల్లో చేర్చారు. కొన్నిచోట్ల వాటికి ఆనుకుని ఉండే ప్రభుత్వ స్థలాలను ప్లాట్లుగా మార్చి ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇవన్నీ పంచాయతీ, మున్సిపాలిటీల ఫైళ్లలో నమోదై ఉన్నాయి. కాలక్రమంలో గ్రామాలు విస్తరించే కొద్దీ ఈ భూములకు సమీపంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఇండ్లు వెలిశాయి. అవీ చేతులు మారుతూ వస్తున్నాయి. అలాంటి భూముల ఓనర్ షిప్ విషయంలోనూ ఇబ్బందులు ఉన్నాయి. గతంలో తాము నివసిస్తున్న భూమికి, ఇండ్లకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి కొంత స్పష్టత ఉండగా, ఇంటికి మాత్రమే నంబరు తీసుకుని, పంచాయతీలో నమోదు చేసుకున్న వారు ఇప్పుడు అవస్థ పడుతున్నారు. ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయిన తమ బాధలను తీరుస్తుందని కొత్తగా ఏర్పాటు చేయబోయే భూమాత పోర్టల్ ద్వారా సమస్య తీరుతుందని గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం



మొదటి పేజీ తరువాయి

సమాచారం అందుకున్న ఏసీబీ సిబ్బంది విషయాన్ని గోప్యంగా ఉంచి శుక్రవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడి తరగతి గదిలో నగదుతో పాటుఅదుపులోకి తీసుకున్నారు.

**–అసలు అక్కడ జరిగింది ఏంటీ...!?**
కూలీ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ ను ఏసీబీ అధికారులు పట్టుకోవడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కరాటే శిక్షకురాలికి ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ 30 వేలకు ఏకంగా రూ 20వేలు లంచం ఏ విధంగా అడుగుతారనే ప్రశ్నలు సైతం తలెత్తుతున్నాయి. స్థానికుల, కొందరు విద్యార్థుల కథనం ప్రకారం ఏసీబీని ఆశ్రయించిన మహిళా కరాటే శిక్షకురాలు రాధిక సుమారు 20 రోజుల క్రితమే విధులకు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఏడాదికి గాను విడుదల చేసిన రూ 30 వేలను నెల రోజుల్లోనే ఇవ్వలేనని, మొదట రూ 10 వేలు ఇస్తానని ప్రధానోపాధ్యాయుడు రవీందర్ ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం. మిగిలిన 11 నెలలు కూడా విద్యార్థులకు పూర్తి శిక్షణ ఇచ్చిన తర్వాతే మిగిలిన రూ 20,వేలు ఇస్తానని ప్రధానోపాధ్యాయుడు రవీందర్ చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ ప్రధానోపాధ్యాయుడు గదిలో నగదుతో ఏసీబీ అధికారులకు చిక్కడం మాత్రం అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలిపోయింది.

## వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

మొదటి పేజీ తరువాయి

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)–వృత్తి నైపుణ్య శిక్షణో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థుల కు ధ్రువీకరణ పత్రాలు అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పార్టీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు.పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న సరాలకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది డిమాండ్ బాగా ఉందని, విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు, శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సిఎంను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎమ్మెల్యే జారె

**మున్సిపాలిటీ భవన నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలని వినతి**



అశ్వారావుపేట,సూర్య,(మేజర్‌న్యూస్)–రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి స్వగృహంలో సిఎంను కలుసుకున్న జారె అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను వివరించి అభివృద్ధి కొరకు నిధులు మంజూరి చేయాల్సిందిగా వినతిపత్రాన్ని అందజేశారు. అదే విధంగా ఇటీవల నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో మూడు గ్రామ పంచాయతీలను కలిపి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన నేపథ్యంలలో ముఖ్యమంత్రికి జారె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా అశ్వారావుపేట మున్సిపాలిటీ భవనం నిర్మాణం కొరకు ప్రత్యేక చొరవ చూపుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా నిధులు మంజూరి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దమ్మపేట లో ఘనంగా టైలర్స్ డే..

**–విలియమ్స్ హెూవేకి నివాళులర్పించిన దర్జీలు..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –**మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద టైలర్స్ డే వేడుకలు శుక్రవారం స్థానిక దర్జీలు అధ్యక్షుడు చెవ్వా పోలవరం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా టైలరింగ్ మిషన్ సృష్టికర్త విలియమ్స్ హెూవే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ క్రమంలోనే సీనియర్ టైలర్ మురహరి నాగరాజు మాట్లాడుతూ దర్జీ లందరూ ఐకమత్యంగా మెలిగి దర్జీల సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ దిశలోనే దేశంలో రెడీమేడ్ వ్యవస్థ పెరగడం చేత ప్రస్తుతం దర్జీల దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దిశలోనే ప్రభుత్వం దర్జీలకు రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఇల్లు లేని దర్జీలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పానుగంటి పోలా రావు, మల్లవెల్లి ప్రసాద్, షేక్ హనీఫ్, మారేశ్వర్ రావు, జవ్వ కొండయ్య, పురుషోత్తం, రూప శ్రీను, సుబ్బారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 30 రోజుల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాలలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, పరీక్షలు సజావుగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ , ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లో పురోగతి సాధ్యమని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలో 70 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, ప్రతి రోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చు పరిశీలించి, ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్ గా తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని, 30 రోజుల వ్యవధిలో 70 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు.9 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ లేని పక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని, నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు.మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు అందించాలని, పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిఎం%డ%హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్టిసి, ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# చిన్నారులు తమ పేర్లు సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**మణుగూరు, సూర్య(మేజర్‌న్యూస్)**
గిరిజన చిన్నారులకు విద్యను బలోపేతం చేయడానికి ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందని ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోని కనీసం చిన్నారులు తెలుగు, ఇంగ్లీషులో తమ పేర్లు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం గిరిజన సంక్షేమ శాఖ ఇంగ్లీష్ మోడల్ జిపిఎస్ పాఠశాల మరియు పగిడేరు లోని ఎస్టీ కాలనీలో ఉన్న జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, అధికారుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు. పిల్లలు సరిగా రాయడం చదవడం పట్ల వెనుకబడి ఉన్నారని గ్రహించి, ఉపాధ్యాయులు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా చూడాలని, సంబంధిత ఎస్‌సిఆర్‌పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, జిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్స్ తప్పనిసరిగా విద్యార్థులకు చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా పంపిణీ చేసిన ఉద్దీపకం వర్క్ బుక్స్ ని ఉపాధ్యాయులు తప్పనిసరిగా పిల్లల చేత రాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో అశోక్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజనులకు మెగా హెల్త్ క్యాంపులు ఎంతో దోహదం చేస్తాయి

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్**



**మణుగూరు సూర్య(మేజర్ న్యూస్)–** మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రాణాంతకమైన వ్యాధులకు వైద్య పరీక్షలు చేయించుకోలేని గిరిజనుల సౌలభ్యం కొరకు మెగా హెల్త్ క్యాంపులు ఎంతో దోహదం చేస్తాయని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐటీడీఏ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకం ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి శిబిరానికి వచ్చిన గిరిజన మహిళలతో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు కార్పొరేట్ స్థాయిలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన మందులు అందజేసి ప్రమాదకరమైన జబ్బులను నయం చేయడానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ భయంకరమైన జబ్బులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ రకాల స్కానింగ్లు చేయించి రోగ నిర్ధారణ అయితే వాటికి సంబంధించిన మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీల ప్రత్యేక ప్రత్యేక స్కానింగ్, సాత్విక కంటి పరీక్ష, చిన్నపిల్లల, చర్మవ్యాధి, చెవి, గొంతు వైద్య నిపుణులచే నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, అవసరమైన ల్యాబ్ టెస్ట్ చేయడం జరిగిందని, 460 మంది పేషెంట్లకు వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపి సరిపడా మందులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు అన్ని విభాగాలను పరిశీలించి వీలయినంతవరకు మారుమూల గ్రామాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ భాస్కర్, ప్రోగ్రాం అధికారి బాలాజీ, డాక్టర్లు నిశాంత్, సాత్విక, సంజీవరావు, విజయ్, రాజశేఖర్, విక్టర్, ఖిల్లా, శైలేష్, సిబ్బంది పాయం శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, లింగా నాయక్, రాముడు, రవి, వెంకన్న, వాణి, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాగరణ కార్యక్రమాన్ని విజయవంతం

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**
ఇల్లందులోని జే కే బ్లాక్ డైమండ్ స్టేడియంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి పండగ జాగరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శివభక్తులకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన ఇల్లందు డి.ఎస్.పి చంద్రబాను, పట్టణ సీఐ బత్తుల సత్యనారాయణలకు ఎస్సైలకు పోలీసు బృందానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా శివ భక్తులు జాగారం చేసేందుకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ నిమిత్తమై ఎమ్మెల్యే కనకయ్య సొంత ఖర్చులతో ఖర్చులకు



రాజీ పడకుండా భక్తుల వినోదము నిమిత్తమై భక్తులను ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తుల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి గత రెండు రోజులుగా వెనుక నుండి కృషిచేసిన కాంగ్రెస్ యువ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మండల రాము, పడిదల నవీన్ కుమార్, జాఫర్, హరి హర క్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం తదితర నాయకులకు మహిళ పట్టణ మండల జిల్లా నాయకురాళ్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూచిపూడి నృత్యాలు చేసిన చిరంజీవిలు బండారి అనన్యకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు జెకె బ్లాక్ డైమండ్ స్టేడియంను ఇచ్చిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి లక్ష్మీ అక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోళ్ల సూర్యం, మహిళా పట్టణ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, చెంచమ్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా చెక్ డ్యాం నిర్మాణ పనులు

**-ఇది అధికారుల వైఫల్యమా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా?**
**-ఆరోపణ ఎంత పెద్దదైనా ఒక్క తాపీ సిమెంట్ తో సరి చేసిన కాంట్రాక్టర్**

**సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్)–**
ఎన్నో ఏళ్ల పాటు పదిలంగా ఉండాల్సిన చెక్ డ్యాం నిర్మాణ పనులపై ఆదిలోనే అపోహలు మొదలయ్యాయి. పటిష్టంగా జరగాల్సిన నిర్మాణంపై అధికారులు దృష్టి సాధించకపోవడం తో నామమాత్రంగా పనులు జరుగుతున్నాయి. ఈ నెల 25 న సూర్య పత్రికలో ప్రచురించిన వార్తకు స్పందించిన అధికారులు వార్త లో ప్రచురితం అయిన ఫోటో వద్ద కేవలం పై పై మెరుగులు దిద్ది చేతులు దులుపుకున్నారు. నామమాత్రంగా పనులు జరుగుతున్నాయి అనే పదానికి అద్దం పట్టే విధంగా పనులు జరిగాయని ఈ ఫోటో చూస్తే ఎవరికైనా అర్థం అవుతుంది. 13 కోట్ల రూపాయలతో జరిగే పనుల పట్ల అధికారులు అలసత్వం వహిస్తున్నారని


పేపర్ లో రాక ముందు

ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు మేలు చేయాలన్న ప్రభుత్వ కోరిక నెరవేరకుండా పోతుంది.
-చెక్ డ్యాం పనుల పేరిట మట్టి దందా చెక్ డ్యాం అనుమతుల పేరుతో మట్టి అమ్ముకుంటున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు రెండు రోజుల క్రితం రెండు లారీలు పట్టుబడ్డాయి. అయినప్పటికీ తీరు మరని కాంట్రాక్టర్ అదే పనిగా మట్టి, రాయిని బయట వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

**-అధికారుల హస్తంపై అనుమానాలు**
నిర్మాణ పనులపై ఆరోపణలు వస్తున్నా అధికారులు


పేపర్ లో వచ్చిన తర్వాత


సూర్య
25 Feb 2025 - Page 8
సుజాతానగర్ చెక్ డ్యాంలు పదిలమేనా!! ....?

స్పందించని తీరు పలు అనుమానాలకు తావిస్తుంది.

# గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బంధం శ్రీనివాసరావు ఎన్నిక



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–**
గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనములో శుక్రవారం స్థానిక గౌడ కుల సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఎన్నికలో భాగంగా 94 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవం చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బంధం శ్రీనివాసరావు ను సభ్యులందరూ కలిసి ఎన్నుకున్నారు. మిగతా కార్యవర్గంలోని ప్రధాన గౌరవ అధ్యక్షులుగా పానుగంటి రాంబాబు, ఉపాధ్యక్షులుగా చిలికి బత్తుల ఏసుబాబు, కార్యదర్శుల యార్లగడ్డ ఏసు, పానుగంటి సందీప్, కోశాధికారిగా పానుగంటి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా 12 మందిని ఎన్నుకోగా స్టీరింగ్ కమిటీ సభ్యులుగా యార్లగడ్డ బాబు, యార్లగడ్డ అంజయ్య, నాయుడు బాబురావు, లను ఎన్నుకున్నారు గౌరవ సలహాదారుగా వీరంకి సత్తిబాబు, యార్లగడ్డ పోలా రావు, పానుగంటి చిట్టిబాబు, లను ఎన్నుకున్నారు ముఖ్య సలహాదారులుగా యార్లగడ్డ ఈశ్వరరావు, భరద్వాజ రాంబాబు(అవిష్ నర్సరీ ) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీకి గౌడ కుల సంఘం పెద్దలు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి జాగరణ సూపర్ సక్సెస్

- అలరించిన చిన్నారి అనన్య కూచిపూడి నృత్య ప్రదర్శన
- శివరాత్రి జాగరణలో నృత్యం చేసిన ఎమ్మెల్యే కోరం దంపతులు






**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** మహాశివరాత్రి పర్వదినం జాగారంసందర్భంగా జెకెబ్లాక్ డైమండ్ స్టేడియంలో ఇల్లందు శాసనసభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి జాగరణ సూపర్ సక్సెస్ అయింది.దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారి అనన్య ప్రదర్శించిన కూచిపూడి నృత్యానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. మొదటి బహుమతికి చిన్నారి అనన్య ఎంపికవ్వగా బుల్లితెర నటులు కార్తీక దీపం డాక్టర్ బాబు, మంజుల దంపతులు బ్రహ్మముడి సీరియల్ మానస్చే నల్గొండ సింగర్ గద్దర్ అన్న ఆధ్వర్యంలో చిన్నారి అనన్యను శాలువతో సత్కరించి మెమొంటోను అందించారు. చిన్నారి అనన్య గతంలో హైదరాబాదు శిల్పారామంలో రెండు పర్యాయాలు చేసిన నృత్య ప్రదర్శనకు కమిటీ వారిచే ప్రశంస పత్రాలను బహుమతులను పొందటం విశేషంగా చెప్పవచ్చు. గద్దర్ నల్గొండ గద్దర్ అన్న శాసనసభ్యులు కోరం కనకన్నపై ఒక పాటను రచించి తానే పాడి రికార్డు చేసిన అద్భుతమైన పాటను స్టేజిపై ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో రిలీజ్ చేసారు. ఈ పాటకు స్టేజి మీద ప్రముఖ కాంట్రాక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిబాబు చేసిన నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఎమ్మెల్యే కోరం దంపతులు చేసిన నృత్యం కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది. తొలుత ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం శివరాత్రి జాగరణ కార్యక్రమానికి శివ భక్తులు ప్రేక్షకులు తరలి రావడం తొ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది. ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తులో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి తీసుకున్న చర్యలు అమోఘమని నిర్వాహకులు పేర్కొని వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత సూపర్ సక్సెస్ కావడానికి శ్రమించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, పడదల నవీన్, పింగళి నరేష్ నాయుడు, చిల్లా శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డేనియల్, పులి సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, ఎంపీపీ వైస్ మాజీ చైర్మన్ మండల రాము, ఆర్ఎం కిరణ్ ఎట్టి కృష్ణ, డాన్స్ మాస్టర్ శ్యామ్, మేకల శ్యామ్, తదితరులు శ్రమించిన వారిలో ఉన్నారు. కాగా ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సింగరేణి జి యం వి. కృష్ణయ్య రమా దంపతులు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు పట్టణ ముఖ్య నాయకులు మండల ప్రజా ప్రతినిధులు, యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని స్థానిక ఎస్ సి బి నగర్ లోని ఎస్ ఆర్ ప్రైమ్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే, ఫుడ్ ఫెస్ట్ ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఆర్ జోనల్ ఇంచార్జ్ వైస్ సతీష్ హాజరై మాట్లాడుతూ సైన్స్ అనేది నేడు ప్రతి మనిషి జీవితంలో ఒక భాగమైందని ఆదిమానవుడి దశ నుండి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ వరకు మానవ మేధస్సు ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇటువంటి సైన్స్ ప్రదర్శనల ద్వారా రాబోయే తరానికి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే తయారు చేయబడిన ఓపెన్ కాస్ట్ మైనింగ్ అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులచే ఫుడ్ ఫెస్ట్ ను నిర్వహించడం జరిగింది. తెలంగాణ విభిన్న రకాల వంటల రుచులతో ఆహుతులందరినీ ఆకట్టుకున్నాయి. ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి బోధన బోధ నేతర సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి కోసం కృషి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని కొప్పురాయి పంచాయతీ పరిధిలో గల ఓడ్డుగూడెం గ్రామంలో ఉన్న అంగన్వాడి, ఎంపీపీ ఎస్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్, గ్రామ యూత్ నాయకులు చింత కళ్యాణ్ అన్నారు. శుక్రవారం ఓడ్డుగూడెం గ్రామంలోని అంగన్వాడీ, ప్రైమరీ పాఠశాలను సందర్శించి పరిసరాల పరిశుభ్రం కార్యక్రమం చేపట్టారు. పాఠశాల అవణంలో ఉన్న మొక్కలకు నీరు పోశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పూనేం నాగేశ్వరరావు, మొక్కటి వెంకటరామయ్య లను శాలువతో సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సంజీవ్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మార్చి 10 నుంచి ఉమ్మడి జిల్లాల క్రికెట్ టోర్నమెంట్

**-ప్రచార పత్రాలను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** జూలూరుపాడు మండల కేంద్రంలోని స్థానిక క్రికెట్ గ్రౌండ్ లో మార్చి10 వ తేదీ నుండి ఉమ్మడి జిల్లాలైన ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది.ఈ క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన ప్రచార కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు దినేష్, షఫీ, హరీష్ లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లను రెడ్ కలర్ టెన్నిస్ బాల్ తొ నిర్వహించబడుతుందని, ప్రతి మ్యాచ్ కు మేన్ ఆఫ్ ద మ్యాచ్ బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ 50 వేలు, ద్వితీయ బహుమతి రూ 30 వేలు, తృతీయ బహుమతి రూ 2 వేల తొ పాటు షీల్డ్ ను అందచేస్తామన్నారు. టోర్నమెంట్ మొత్తంలో ఉత్తమ బ్యాట్స్ మెన్, ఉత్తమ బౌలర్,ఉత్తమ ఆల్ రౌండర్ బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచిన జట్టు రూ 2 వేలు ప్రవేశ రుసుము చెల్లించాలని, తుది నిర్ణయం నిర్వాహకులదని తెలిపారు. ఆసక్తిగల జట్లు 9701448595, 9966227087, 9866394037 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరావు, భూక్యా అమ్ము, కరాటే డు అసోసియేషన్ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ నవీన్ రాథోడ్, ఇల్లంగి సుందర్ రావు, పత్తిపాటి యోహాన్, అజయ్,రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## రాగిణి,గురూ లేడీస్ టైలర్స్ ఆధ్వర్యంలో

# ఘనంగా టైలర్స్ డే

**- జెండాను ఆవిష్కరించిన అసోసియేషన్ అధ్యక్షుడు బాబు.**



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచలోని రాగిణి లేడీస్ టైలర్స్,గురు లెడీస్ టైలర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుకృవరం ట్రైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాల్వంచ ట్రైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు టైలర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.టైలర్ మిషిన్ కనిపెట్టిన పితామహుడు ఎలియాస్ హెూవే చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి,స్వీట్స్, మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎలియాస్ హెూవే అనే వ్యక్తి టైలర్ మిషిన్ ను ఫిబ్రవరి 28న కనిపెట్టినందుకు గుర్తుగా ట్రైలర్స్ అందరు ట్రైలర్స్ డే ను జరుపుకుంటామని తెలిపారు.అసోసియేషన్ సెక్రటరీ సైదాబి, కోశాధికారి రాగిణి లేడీస్ టైలర్ వెంకటేశ్వర్లు, గురు టైలర్ రాజేశ్వరి, స్రుజన, శ్రీదేవి టైలర్, రూపా టైలర్, జెంట్స్ టైలర్స్ పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులు బానిసలు కాదు

**-ఎఎస్ ఇన్చార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్**

**-సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పై వేధింపులు మానాలి.**

**-చికిత్స పొందుతున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలి.**



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** మణుగూరు ఏరియాలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా గత 8 సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న విరబాబు అనే ఉద్యోగిపై కక్ష సాధింపులో భాగంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వేధింపులకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆజాద్ అధికార్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్ కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న సెక్యూరిటీ గార్డ్ విరబాబు ను కలిసి పరామర్శించి జరిగిన ఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నెలల క్రితం అనారోగ్య సమస్యల కారణంగా శస్త్రచికిత్స పొంది ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో నిత్యం బరువైన వస్తువులను మోపించడం ద్వారా శస్త్రచికిత్స చేసిన భాగంలో అంతర్గత రక్తశ్రావం జరిగి తీవ్ర ఆవేదన చేందుతున్నడని విచారం వ్యక్తం చేశారు. నిత్యం ఏదో ఒక ఏరియాలో కాంట్రాక్ట్ ఉద్యోగులపై అధికారులు వేధింపులకు పాల్పడడం సర్వసాధారణంగా మారిందని అన్నారు. ఇక నైన అధికారులు తమ తీరు మార్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)** -హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ రౌండ్ టేబుల్ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటి మినిస్టర్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అధ్యక్షతన వారి కార్యాలయంఓ ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై రౌండ్‌టేబుల్ సమావేశం జరిపారు. కాగా సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్న జారె ఆదినారాయణ సబ్‌ప్లాన్‌పై గురించి వారి అభిప్రాయాలను సమావేశంలో ప్రస్తావించారు.



# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలు వలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు,ఎల్. శ్రీనివాసరావు, ఎస్సై పి.సి.ఆర్ ఖమ్మం,కె. మైసయ్య, ఏ.ఆర్.ఎస్ ఐ(ఏ.ఆర్)ఎస్.వీరస్వామి, ఏ .ఆర్.ఎస్. ఐ . (ఏ.ఆర్) ఎండి. అజ్మతుల్లా, ఏ ఎస్. ఐ తిరుమాలయపాలెం పి. ఎస్ ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏ.ఆర్) కుమారస్వామి, ఏ .ఆర్.ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ అప్పలనాయుడు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

# మానవునికి ఆదునికేతవైపు అడుగులు వేయించింది దర్జీలే

- వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి.
- టైలర్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
-ఘనంగా టైలర్స్ డే ఉత్సవాలు





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-**
ఆది మానవున్నీ తన నైపుణ్యంతో ఆదునికేతవైపు అడుగులు వేయించింది దర్జీలేనని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. టైలర్స్ డే సందర్బంగా శుక్రవారం రామవరం సెంటర్లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తలిపారు, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నపేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుందని అన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, టైలర్లు నర్సింహరావు, పురుషోత్తం, బ్లూ మూన్ పాల్గొన్నారు.

# సర్వోత్తమ దార్శనికుడు చంద్రమౌళి:-దీక్షారైనా

**-ప్రజలకు అండగా..తోటి ఉద్యోగులకు పెద్దన్నలా చంద్రమౌళి:- నాగలక్ష్మి**

**-ఎంపీడీవో పదవీ విరమణ సన్మాన సభలో జడ్పీ సీ.ఈ.ఓ లు**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
సర్వోత్తమ దార్శనికుడు చంద్రమౌళి అని ఖమ్మం జిల్లా జెడ్పి సీ.ఈ.ఓ దీక్షారైన,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ సీ.ఈ.వో నాగలక్ష్మి అన్నారు.శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో పదవి విరమణ పొందిన ఎంపీడీవో చంద్రమౌళికి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలని ప్రభుత్వ ఉద్యోగములో చేరిన ఉద్యోగులు లక్ష్య సాధనలో ఎంతటి క్లిష్ట పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధులై ఉండాలని,ఉద్యోగం అనే వైకుంఠపాళిలో 'ఎగరేసే నిచ్చెనలే కాదు పడదోసే పాములు' ఉంటాయన్న సత్యాన్ని చంద్రమౌళి 35 ఏళ్ల ఉద్యోగ ప్రయాణాన్ని చూసైన తోటి ఉద్యోగులు గుర్తెరగాలన్నారు. ఎగుడ ుదిగుడు దారిలో ముళ్లూ ,రాళ్లూ, కాలు తీసి కాలువేసేలోగా కాటేసే విషనా గులు ఉండవచ్చు నని,అయినా వజ్ర సంకల్పం ముందు అవన్నీ తీసికట్టేన న్నారు.వజ్రాన్ని వజ్రంతోనే ఛేదించాలన్నట్లు సంకల్పాన్ని సంకల్ప బలంతోనే సాధించాలన్నారు. 'రేపటి పని ఈ రోజు,ఈ రోజు పనిని ఇప్పుడే చేయాలి' అనే సూక్తి కూడా కార్యసాధకుడైన చంద్రమౌళి కి వర్తిస్తుందన్నారు. చంద్రమౌళి ఉద్యోగ ప్రయాణాన్ని ప్రత్యేక ఉద్యోగస్తులు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు.ఉత్తమ కార్యసాధకుడికి ఏదీ అసాధ్యం కాదు అని,అన్నీ సానుకూలంగానే కనిపిస్తాయని,లక్ష్య సాధన మార్గంలో ఎదురయ్యే ఆటంకాలను ఎదుర్కొనే విధానాన్ని తెలుసుకుంటే గమ్యం చేరిక సులువవుతుందన్నారు. అలాంటి మస్తత్వాన్ని పునికి పుచ్చుకున్న చంద్రమౌళికి మహాసముద్రం పిల్లకాలువలా,మేరు పర్వతం చిన్న రాయి గా,మృగరాజు సింహం జింక పిల్లగా కనిపిస్తుందన్నారు. నిజాయితీగా పని చేసిన ప్రభుత్వ ఉద్యోగి ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని, చంద్రమౌళి తను చేసే వృత్తిలో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా, తోటి ఉద్యోగస్తులందరికీ పెద్దన్నలా మారాడు అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్నాసయ్య, డి. ఎల్.పి.ఓ రాంబాబు,బోనకల్,ముదిగొండ, నేలకొండపల్లి, రఘునాథపాలెం, ఏన్కూరు ,పెనుబల్లి,కల్లూరు, వైరా,సత్తుపల్లి ఎం.పీ. డీ.వో లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొని ఎంపీడీవోని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.అనంతరం ఆయన అందించిన సేవలను పలువురు కొనియాడారు.

# ప్రజలకు నమ్మకం కలిగిద్దాం

**- జీతానికి తగ్గ న్యాయం చేద్దాం:-చంద్రమౌళి**




**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
ఎన్నో సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తగిన గౌరవం ఇచ్చి సమస్య పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు భరోసా కల్పించాల్సిన బాధ్య త ఉద్యోగస్తులదేనని రిటైర్డ్ ఎంపీడీవో మిట్టకోల చంద్రమౌళి అన్నారు.శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటూ జీతానికి తగ్గ పనిచేసినప్పుడే జీవితంలో సంతోషం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సరైన లబ్ధిదారులకు అందించి,వారికి న్యాయం చేసినప్పుడే వారు అందించే దీవెనలే మన కుటుంబాలకు శ్రీరామరక్ష అని తెలిపారు. న్యూట్రన్ సిద్ధాంతాన్ని గట్టిగా నమ్ముతానని తన జీవితంలో ఎదుర్కొన్న సమస్యలను,చేసిన మంచి పనులను తోటి ఉద్యోగస్తులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎంపీడీవో దంపతులకు పుష్పగుచ్చని ఇచ్చి,శాలువాతో సన్మానించారు.

# 6 ఏళ్ల బాలికపై అత్యాచార యత్నం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి మండలంలో ఒక గ్రామంలో మైనర్ బాలికపై (6) ఓ యువకుడి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు కేసు నమోదు అయింది. ఒక ఇంటిలో ఒక యువకుడు ఇంటిలో ఎవరు లేని సమయంలో బాలికకు బిస్కెట్ లు ఇస్తానని ఆశ చూపి ఇంటిలోకి తీసుకెళ్లి అత్యాచార యత్నం పాల్పడుతుండగా బంధువులు గమనించడంతో పారారైయ్యాడని బాలిక తల్లిదండ్రుల పిర్యాదుతో కేసు నమోదు అయింది.

# శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**-సైన్స్ ఎక్స్పోలో విద్యార్థుల నమూనాల ప్రదర్శన**















**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**
పట్టణపరిధిలోని స్థానిక భజనమందిర్ రోడ్డు నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీ.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సి పాల్ వి యస్. న్ మూర్తి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో డా . సీ.వి రామన్ చేసిన ఆవిష్కరణలు గూర్చి విద్యార్థులకు వివరించారు. రామన్ ఎఫెక్ట్, కాంతి విక్షేపణ గూర్చి తెలిపి ఆయనకు భౌతికాశాస్త్రంలో నొబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ.ఎం జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యని నూతన అవిష్కరణాలు చేసే విధంగా అభ్యసించాలని కోరారు. పాఠశాల కోఆర్డినేటర్ వెంకట్ మాట్లాడుతూ విజ్ఞానరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయన్నారు. నేటి ప్రపంచానికి అవసరాలు మారుతున్నాయని, మన అవిష్కరణాలు నేటి అవసరాలకు అనుగుణంగా ఉండాలని అభిలాషించారు.ఈ సందర్భాగం జరిగిన సైన్స్ ఎక్స్పో లో విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. కాలుష్య నియంత్రణ యంత్రం, నీటి సూదికరణ నమూనాలు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నమూనా మొదలగు ప్రాజెక్టులు చూపరులను ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రామకృష్ణ, ఇంఛార్జీలు హరికృష్ణ, స్రవంతి, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఇళ్ళ సమస్యను రాష్ట్ర సమస్యగా భావిస్తాం

**-త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తాం, -సమిష్టిగా పోరాడి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం**

**-టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ**

**-ఉద్యమం ద్వారానే ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం: ఆకుతోటఆదినారాయణ**

**-జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం పోరాడుద్దాం:పల్ల కొండల్ రావు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి రాష్ట్ర స్దాయిలోకూడా తాము కోట్లాడుతామని టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తెలిపారు.శుక్రవారం జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన జిల్లా కేంద్ర పాత్రికేయుల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడ్తూ రెండు దశబ్దాల తరువాత గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేస్తూజివోను జారీ చేసి స్థలాన్ని కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని మంజూరు చేయకుండా కాలయపన చేయాడాన్ని ఆయన అభ్యంతరం పెట్టారు. రాష్టంలోని జర్నలిస్టులంతా ఖమ్మం వైపు చూస్తున్నారని సమాచార శాఖ మంత్రి ఈ జిల్లాకు చెందిన వారైనప్పటికి జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.సమాజహితం కోసం సేవలు అందిస్తున్న జర్నలిస్టులు నిరుపేదలు అయినప్పటికి వారికి ఉచితంగా భూమి ఇవ్వడం లేదని ప్రభుత్వ మార్కెట్ విలువకే జర్నలిస్టులు భూమిని కొనుకుంటున్నారనే విషయాన్ని మంత్రులు విస్మరించరాదన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులో కీలక శాఖలు కలిగిన ఈజిల్లాలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడం బాధకరమన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని కూడా పొందిపర్చినందునా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి జర్నలిస్టుల పక్షపాతిగా నిలవాలని ఆయన సూచించారు.సుప్రింకోర్టు తీర్పు పై ఇంకా లోతుగా ఆధ్యాయం చేయాల్సిన అవసరం ఉందని,అయినప్పటికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి ఇళ్ళ స్థలాలు ఇతర అంశాలపై త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తామన్నారు.మంత్రులు దిగివచ్చి జర్నలిస్టులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే మంత్రులను జర్నలిస్టుల కుటుంబాలు గుండెలో పెట్టుకుంటారని లేదంటే ఆందోళన బాట పట్టుతామన్నారు చరిత్రలో పోరాటం చేయకుండా ఏ సమస్య పరిష్కారం కాలేదనే నగ్న సత్యాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఖమ్మం నగర జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులదరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలనే డిమాండ్ తో ప్రత్యక్ష కార్యచరణకు జర్నలిస్టులంతా సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మీడియా అకాడమి చైర్మన్ గా కె శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పటికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమవైపే పయనిస్తామన్నారు. ఇళ్ళ స్థలాలతో పాటు అక్రిడేషన్లు,హెల్త్ కార్డులు ఇతర సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామన్నారు.జర్నలిస్టులంతా ఐకమై లక్ష్యం వైపు పయనించాలన్నారు.టియుడబ్ల్యుజె టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించేందుకు దశలవారిగా పోరాటమే శరణ్యమన్నారు.ఖమ్మంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికి కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఖమ్మం నగరంలోని జర్నలిస్టుల్లో అర్హులైనవారందరికి హౌజింగ్ సోసైటీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు.కొంత మందిని హౌజింగ్ సోసైటిని చంపాలని చూస్తున్నారని కాని జర్నలిస్టులంతా కలిసి ఈ సోసైటిని రక్షించుకోవాలని కోరారు.టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు మాట్లాడ్తూ ఖమ్మంజిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికి చాలా సార్లు మంత్రులను కలిశామని అయినప్పటికి పట్టించుకోవడం లేదని,సుప్రింకోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేస్తున్నందునా ఉద్యమబాట పట్టడమే సరైన మార్గమని ఆయన అన్నారు.ఖమ్మం నగరంతో జిల్లాలోని అన్ని మండలాల విలేఖర్ల సమస్యపై కూడా అన్ని యూనియన్లు కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు.టియుడబ్ల్యుజె ఐజెయు ఖమ్మంజిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు.రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,స్థంభాద్రి హౌజింగ్ సోసైటి ఉపాధ్యక్షులు మైసా పాపారావు,కోశాధికారి వై సాంబశివరావు,డైరెక్టర్ పి వి సత్యనారాయణతో పాటు పాత్రికేయ మిత్రులు మైనోద్దిన్, నామ పురుషోత్తం,పసుపులేటి సత్యనారాయణ, ఎం ఉపేందర్,గుద్దేట్టి రమేశ్ బాబు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, కళ్యాణ చక్రవర్తి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సైన్స్ డే

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**
స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే ను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటారని, భౌతిక శాస్త్రపరిశోధనలను మలుపు తిప్పిన దృగ్విషయం రామన్ ఎఫెక్ట్ ను భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న కనుగొన్నారని అందువల్ల ఆ తేదీని జ్ఞాపకార్ధంగా జాతీయ సైన్స్ డే గా జరుపుకుంటారని, భారతదేశంలో పుట్టి భారత దేశంలో ప్రయోగాలు చేసి నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక శాస్త్రవేత్త సివి రామన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు వేణు, నరేందర్, నాగలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

**-లక్ష టాలెంట్ స్కూల్, అరుణోదయ స్కూల్లో సైన్స్ డే వేడుకలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జాతీయ సైన్స్ డే వేడుకలను పెనుబల్లి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు. లక్ష్యా టాలెంట్ స్కూల్, ఉదయ మెరిట్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టను తయారు చేసి ప్రదర్శించారు. లక్ష్యా టాలెంట్ స్కూల్ విద్యార్థులు సైన్స్ పరికరాలు పలు రకాల సైన్స్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించి మెప్పించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ వివరాలు, వాటి పని తీరు సమాజానికి వాటి అవసరాలు, ఉపయోగాలను సందర్శకులకు వివరించారు. ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక జే వీ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సివి రామన్ జయంతిని పురస్కరించుకుని సైన్స్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి హాజరై విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకొని సమాజ పురోగతికి అవసరమయ్యే సరికొత్త ఆవిష్కరణలు చేయాలని అన్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ అభివృద్ధి చెందాలని వివరించారు.రసాయన శాస్త్ర అధ్యాపకుడు వై మహేష్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న వ్యాధులు వాతావరణ మార్పులకు సంబంధించిన సవాళ్లకు సైన్స్ ఏవిధంగా పరిష్కార మార్గాలు చూపిస్తుందో వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.సైన్స్ శాఖలలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్ కె పీర్ సాహెబ్ డా ఎం బాలకృష్ణ డా బి వెంకటేశ్వరరావు డా కె పద్మారాణిడా చీపు పూర్ణచంద్రరావు రవికుమార్ బి రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వాణి వివేకానందలో ఘనంగా సైన్స్ డే

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**
వైరా మండల కేంద్రంలోని వాణి వివేకానంద విద్యాలయంలో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిరవ్హించారు ముందుగా చిన్నారి విద్యార్థులు సొంతగా తయారుచేసిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి సైన్స్ ప్రదర్శనలను పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ చుండూరి కోటేశ్వరరావు వాణి పరిశీలించి వాటి యొక్క విశిష్టతను తెలుసుకున్నారు పిల్లలు తయారుచేసిన అనేక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికి సైన్స్ యొక్క ఆవశ్యకత వైజ్ఞానిక శాస్త్రాలలో విద్యార్థులు ముందుండాలని తెలిపారు. సైన్స్ డే రోజు ఇలాంటి అద్భుత కార్యక్రమాలు ఏర్పాటు చేసిన సైన్స్ టీచర్లకు ప్రత్యేక అబినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు...

**-ఓ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి**

**-గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





















**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించు కోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఆడపిల్ల ఇంటికి, సమాజానికి, జాతికి విలువైన ఆణిముత్యం అని, ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లో నైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని, సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని, ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు, మహిళ డైరీ, మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరా రు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు. రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు, వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని, వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక, చెమట, అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని, గొడుగు, రూమాల్ తలపాగ ధరించాలని, తరచూ మంచినీళ్లు త్రాగాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-15 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**













**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం పదవి విరమణ పొందుతున్న 15 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్. దశరథం, ఏన్కూర్ పీహెచ్సీలో సిహెచ్ఓ గా పని చేస్తున్న డి. శివరాజు, కల్లూరు ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ (ఎన్.టి)గా పని చేస్తున్న ఎం. స్వర్ణలత, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఉసిరికాయలపల్లిలో ఎస్.జి.టి. గా పని చేస్తున్న బి. జగన్ నాయక్, తిరుమలాయపాలెం లో కామాటి గా పనిచేస్తున్న బి. బాల్య, పశు సంవర్ధక శాఖ, సదాశివునిపేటలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ విభాగంలో తల్లాడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎం. చంద్రమౌళి, జెడ్పీహెచ్.ఎస్, కొణిజెర్లలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. మంగమ్మ, రెవెన్యూ శాఖ బోనకల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న టి. పుల్లయ్య, కార్యాలయ సబార్డినేట్ గా పనిచేస్తున్న ఎం. ఆంటోని, పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఏ. సీతారామచంద్ర రావు, ఇంటర్మీడియట్ విద్యా శాఖలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న కె. శ్రీరామారావు, జూనియర్ లెక్చరర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ రాణి, కో ఆపరేటివ్ శాఖలో సీనియర్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఏ. శంకర్ ఫిబ్రవరి నెలలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కార్యాలయ సబార్డినేట్లు విధి నిర్వహణలో తమకు చాలా మద్దతు అందిస్తారని అన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిధ స్థాయిలలో సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగ విధులలో భాగంగా కుటుంబ సభ్యులకు చాలా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉండదని, చాలాసార్లు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మిస్ అయి ఉంటారని తెలిపారు. పదవి విరమణ తర్వాత కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. వృద్ధాప్య మంటే మరో బాల్యం లాంటిదేనని, కొత్త విషయాలు నేర్చుకోవడం, క్రీడలు ఆడటం వంటి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు రిత్యా నేడు పదవి విరమణ పొందుతున్నప్పటికీ తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సేవలు అందించారని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత జీవితంలో మరో భాగం ప్రారంభమవుతుందని, దీనిని మీరంతా బాగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఆలోచింపజేసిన జిల్లా స్థాయి ఐడియాథాన్








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒక్కపుడు ఆలోచనలతోనే మొదలైయ్యాయని కలెక్టర్ ముజమీలాఖాన్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇపుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందని వారు తెలియజేసారు. వచ్చిన ఆలోచన పై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్దిస్తుందని వారు సూచించారు. మానవ మేధస్సు ఓ కర్మాగారమని, ఆలోచనలు అందునుంచి ఉద్భవించే అద్భుతాలని వారు అభిప్రాయపడ్డారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఓ అద్భుతమైన ఆలోచన ప్రపంచ గతినే మారుస్తుందని, ఇంటర్నెట్ అందుకు సాక్ష్యం అని వారు గుర్తుచేసారు. ఈ తరం విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రానున్న రోజులలో అద్భుతాలు సృష్టించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఐడియాథాన్ స్పందనతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఎన్నో ఆలోచనలు పుట్టుకొచ్చాయని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్ తెలిపారు. పర్యావరణం, ఆరోగ్యం, విద్య, జీవనవిధానం మరియు వ్యవసాయ రంగాల పై వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రజెంటేషన్స్ భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.జిల్లాస్థాయిలో 10 కళాశాలలు పాల్గొనగా 313 ఆలోచనలను పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొనినట్లు పాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన టీమ్ను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మరియు ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ మరియు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య, హెడొల్డ్ హై ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ యన్. అర్జున్, గేమిఫైంగ్ ఎడ్యుకేషన్ ఫౌండర్ శ్రీరామ్ సంకీర్త్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జి డా. స్ఫూర్తి, అశ్వని, హరిణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం..!

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ
- జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజం అందించాలని విజ్ఞప్తి
- ఒకే రోజు 100 మందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టీయూడ బ్ల్యూజే (ఐజేయు) లక్ష్యమని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్న లిస్ట్ యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సామినేని మురారి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైస పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన సభలో రామ్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఐజేయు అనుబంధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత యూనియన్ కు ఉందని ప్రస్తావించారు. రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో, జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కావడం లేదని, సమస్య పరిష్కారం కోసం యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యూనియన్ కు జర్నలిస్టుల సంఖ్య ముఖ్యం కాదని, నాణ్యమైన , విలువలు కలిగిన జర్నలిస్టులు యూనియన్ కు అవసరం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున యూనియన్ కు సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని, ఆ రీతిలో జిల్లా, నగర కమిటీలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఖమ్మం నగర కమిటీ బాధ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తిచేయాలని రామ్ నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినిద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఎన్టీవీ బ్యూరో భూపాల్, విజయ క్రాంతి బ్యూరో శ్రీనివాస్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు యూనియన్ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు.

**- ఒకేరోజు వందమందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు :**
టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, బ్యూరోలు , స్టాఫ్ రిపోర్టర్లు, ఫోటో వీడియో జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, డెస్క్ ఇన్చార్జులు, ఇతర మీడియా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూనియన్ సభ్యత్వాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామ్ నారాయణ చేతుల మీదుగా అందరికీ సభ్యత్వాలు అందజేశారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఒకే రోజు వంద మందికి పైగా జర్నలిస్టులు సభ్యత్వాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, మేడి రమేష్, జనార్ధనా చారి, ఏలూరు వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ చక్రవర్తి, రాయల బసవేశ్వర రావు, పోటు శ్రీనివాస్, ఆంధ్రప్రభ ఎడిషన్ ఇంచార్జ్ పసునూరి శ్రీనివాసరావు, డెస్క్ జర్నలిస్టులు కొమ్మినేని ప్రసాదరావు, జీ .నారాయణరావు, సందీప్ కుమార్, అచ్చిరెడ్డి, రాయల నవీన్, పాపినేని చంద్రశేఖర్, రాంబాబు, జి.నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే దినోత్సవం

**-కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలుపుకున్న టైలర్స్**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో ఫిబ్రవరి 28 టైలర్స్ డే ను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక టైలర్స్ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను మండల సీనియర్ టైలర్స్ షేక్ జానిమియ్యా, బాపట్ల పూర్ణ చందర్ రావు కత్తిరించారు.అనంతరం స్వీట్ లు పంచుకుని ఒకరికొకరు టైలర్స్ డే శుభాకా ంక్షలు తెలుపుకున్నారు.దర్జీలు మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా కుట్టుమిషన్ కనుగొన్న ఎలియాస్ హెూవే,అ ధునాతన కుట్టుమిషన్ కనుగొన్న ఐజాక్ మిరిట్ సింగర్ సేవలను కొనియాడారు .వారు కనుగొ న్న కుట్టుమిషన్ లతో ఎందరో దర్జి వృత్తిని జీవనోపాధిగా ఎంచుకుని రాణించారని తెలిపారు .మారు తున్న కాలానుగుణంగా రేడిమెడ్ దుస్తుల ప్రభావం విపరీతంగా ఉండడంతో టైలరింగ్ వ్యవస్థ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని, కుటుంబాలను పోషించే పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తులను ప్రోత్సహించి బ్యాంక్ ల ద్వారా సబ్సిడీ రుణాలను అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యనమనగండ్ల కోటేశ్వరరావు, ఎదులాపురం నాగుల్ మీరా,రేగళ్ల నరసింహారావు, కాకటి గోపి, కనపర్తి రామయ్య, కల్లోజి లింగయ్య, దంసలపురి నరసింహారావు, తోట కోటేశ్వరరావు, చుక్కా శ్రీను, వేమూరి నాగేశ్వరావు, పుల్లయ్య, మల్యాల సత్యనారాయణ పాల్గొన్నారు.



# మండలంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా సుడిగాలి పర్యటన

**-పలు కుటుంబాలను పరామర్శించిన మెచ్చా**
**-మెచ్చా ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక**



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం అశ్వారావుపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా పేరాయిగూడెంలో కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జుజ్జురపు శ్రీరామమూర్తిని, ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కలపాల బాబురావులను పరామర్శించారు. ే వినాయకపురం గ్రామంలో ధైద భార్గవి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోవడంతో వారి వద్దకు వెళ్లి పరామర్శించి బిర్రం వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన ఇంటి సామాగ్రిని బాధితులకు అందజేశారు. వీరికి ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని ఇల్లు మంజూరు చేయాలని మెచ్చా డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో వేంపాటి సోములు ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు. కొత్తూరు గ్రామంలో శెట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారిని పరామర్శించారు. కొర్రి సింగరాజు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. గాండ్లగూడెం గ్రామంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 15కుటుంబాలు మెచ్చా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మెచ్చా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా పార్టీలో చేరిన వారిలో కునుసోతు రాంబాబు, శ్రీరామ్, కునుసోతు రమేష్, పవన్, భూక్యా ప్రసాద్, మాలోతు చంటి, కృష్ణ వేణి, లావుడ్య రమేష్, పాండు, వాక్‌డోత్ ఏసు, వెంకట రెడ్డి, ముడ్ భాస్కర్‌రావు, కునుసోతు రంగారావు, మహేందర్, భూక్య మంగారావు, ప్రేమ్ తదితరులు ఉన్నారు. అనంతరం ఉట్లపల్లి గ్రామంలో ఇటీవలే విద్యుత్ వైర్‌లు తగిలి కేత లాస్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ వైస్ ఎంపిపి ఫణీంద్ర, మోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, చందా లక్ష్మి నరసయ్య, జక్కుల రాంబాబు, మిండ పెద్ద దుర్గారావు, అశ్వారావుపేట టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిన్నబ్బాయి, నాని బాబు, మనోహర్, బజారయ్య, శ్రీను, గంధం ఆనంద్, తగరం హరి, ఉప్పల మురళీ, గాలి రాంబాబు, జక్కుల నాగేశ్వరరావు, పురేటి చిలకారావు, తుంపాటి రమేష్, రొయ్యల సత్యనారాయణ, లోకం అశ్విని కుమార్, బోగి వెంకటేశ్వరరావు, ఉప్పల నాగు, ఉదయ్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులను అందజేసిన సారయ్య, రవి కిరణ్.




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు హాజరైన 360 మంది విద్యార్థులలో 10 మందిని ఎంపిక చేసి విజేతలకు స్థానిక సిపిఐ భవన్ లో శుక్రవారం బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్.సాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. సారయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి సత్యంధర్ కుమార్లు పాల్గొని మాట్లాడుతు ఇల్లందు మండల స్థాయి పదవ తరగతి విద్యార్థులటాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేసేందుకు ముందుకొచ్చిన వాసవి క్లబ్కు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య వారు ప్రతి ఏటా టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం అభినందనీయమని, ఈ ఏడాది కూడా పలు పాఠశాలల నుండి 360 మంది విద్యార్థులు టాలెంట్ టెస్టులో పాల్గొనగా టాప్ 10 ఎంపిక చేయడం జరిగిందని,అదేవిధంగా టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. టాలెంట్ టెస్ట్ లో మాంటిస్సోరి స్కూల్ నుండి ప్రథమ బహుమతి వై ఉమాదేవి,ద్వితీయ బహుమతి ఎండి జీను, తృతీయ బహుమతి కాకతీయ స్కూల్ నుండి బి. అఖిల , టాప్ టెన్ లో మార్గదర్శిని ఇందిరా నగర్ స్కూల్ ఏ విన్యా, మార్గదర్శిని 14 నెంబర్ బస్తి నుండి ఈ లక్ష్మి చంద్ర, ఎన్ రామ్ దీక్షిత్, రోహిత్ కుమార్, జేబీఎస్ నుండి రోహన్ సాయి, మాంటిస్సోరి నుండి పి హర్షిత, ఎం విక్రమ్ చైతన్య, జి వరుణ్ సందేశ్, కశ్యప్ సిద్దార్థ, బహుమతులను గెలుపొందారని తెలిపారు.అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తూనే మరోవైపు సేవా కార్యక్రమాలు క్రీడా పోటీలు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం నిజంగా అభినందనీయమని వారు అన్నారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ వాసవి క్లబ్ వారి తరపు నుండి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూనట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్ ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, వాసవి క్ల బ్ జోనల్ చైర్మన్ పుల్లూరి సతీష్, జొన్నల ఉపేందర్,కోశాధికారి నాగరాజు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వ్యామసాని జనార్ధన్, గౌరవ అధ్యక్షులు తాటిపల్లి సుబ్బారావు, గౌరవ సలహాదారుడు గౌరీశెట్టి కృష్ణ, మామిడాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మేధో శక్తిని వెలికితియ్యాలి

**-ఉత్తమ ప్రతిభతోనే గుర్తింపు లభిస్తుంది**
**-జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి నరసయ్య**



జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)- మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సివి రామన్ ఎఫెక్ట్ డే(సైన్స్‌డే) కార్యక్రమం నిర్వహించారు.సైన్స్ డే కార్యక్రమాన్ని రిటైర్డ్ సిఐ చనుమోలు సుబ్బారావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులు సర్ సివి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.సైన్స్ డే సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా వారు తయారు చేసిన ప్రయోగ పరికరాలను ఉపాధ్యాయులు, పాల్గొన్న అతిధుల ముందు ప్రవేశ పెట్టారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు తాము సిద్ధం చేసిన సైన్స్ ప్రయోగ పరికరాలపై వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్,ఎస్ఏ రైటింగ్, డిబేట్ కాంపిటేషన్, డ్రాయింగ్ కాంపిటేషన్ విభాగాల్లో పరీక్ష నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమలోని మేధోశక్తిని వెలికి తీయాలని తెలిపారు.తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందవచ్చునని,తద్వారా ఎనలేని గుర్తింపు లభిస్తుందన్నారు.నేటి బాలలే రేపటి భావి భారత పరిశోధక శాస్త్రవేత్తలుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పిస్తూ..మంచి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలొ బి కృష్ణ నాయక్, జివిఆర్ ప్రసాద్, కే లలిత, రామనాథం, జివిఆర్ వెంకటేశ్వర్లు, సునీత, శకుంతల, పటేల్, నంద్రు గురుమూర్తి, ఉమామహేశ్వరి, బోధ నేతర సిబ్బంది ఉదయ్, ఉపేంద్రమ్మ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని సాయిరాం తండాలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తొ ఇల్లు కాలిపోయిన కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులతొ మాట్లాడారు.బాధిత కుటుంబ పరిస్థితిని ఫోన్ లొ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వివరించారు.వీరు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలొ దారావత్ బాలాజీ,హలావత్ రఘు, బానోత్ రాంజీ,కిషన్,హలావత్ నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ ఓ బి సి మండల అధ్యక్షులు గోసు రామకృష్ణ (ఆర్ కె )మెంతుల కృష్ణ,మిరియాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** నేడు ఆళ్లపల్లి మండలానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఆళ్ళపల్లి లైన్మెన్ అడప జగన్ తెలిపారు. గుండాల మండల పరిధిలోని మామ కన్ను 33 కె.వి సబ్ స్టేషన్ లో మరమ్మతులు ఉన్నందున ఉమ్మడి మండలాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో సైన్స్ డే





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని (సైన్స్ దినత్సవం) శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి పాఠశాలలు వేదికగా నిలిచింది.ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను తయారు చేసి వాటి గురించి తోటి విద్యార్థులకు వివరించడం జరిగింది.చంద్రయాన్, వాల్కనో వాటర్ ప్యూరిఫికేషన్, విండ్ మిల్, ఎల్ఈడి టెలివిజన్ విద్యార్థులను బాగా ఆకర్షితులను చేశాయి. వీటిలో మరికొన్ని మైక్రోస్కోప్, సెన్స్ ఆర్గాన్స్, సోలార్ సిస్టం, ఎర్త్ వేక్ ప్రయోగాలు తయారుచేసి తోటి సహచర విద్యార్థులకు పరిచయం చేయడం జరిగింది. స్థానిక గ్రావిటీ పాఠశాల కరస్పాండెంట్ బోడాపునియా నాయక్ మాట్లాడుతూ ప్రయోగాలు తయారుచేసిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ భావితరాలకు ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు గంగా స్వాతి, సంజు, భవాని, లలిత, సరస్వతి మరియుసుశీల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లిలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్ లు ప్రదర్శించారు. విద్యార్దులకు క్విజ్ పోటీలు, వ్యాస రచన పోటీలు, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. వీటిలో ఉత్తమ వాటిని ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్, సైన్స్ టీచర్స్ రంగారావు, పద్మావతి, పుష్పావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇల్లందు శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభ

ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)-స్థానిక శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల వీడ్కోలు సభ ను శుక్రవారం నడు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ రామలింగేశ్వరరావు, మైనారిటీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముదాసిన్ హుస్సేన్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులలో కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిదులుగా జి.అప్పారావు, చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల చైర్మన్ పత్తి శ్రీనివాస్ అతిథులుగా పీ.హేమలత, కె.వెంకట స్వామిలు పాల్గొన్నారు.



# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

-ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన ధ్యేయం

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

-మండల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్పీ





కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ములకపాడు క్రీడా మైదానంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ పరితోష్ పంకజ్ ,ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్ లు పాల్గొన్నారు. నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి. ఈ సందర్భగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రూ 2 కోట్ల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని తెలియజేశారు. దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి, జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు. ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను, భద్రాచలం ఏఎస్పీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్, దుమ్ముగూడెం సిఐ అశోక్,ఎస్సైలు వెంకటప్పయ్య,గణేష్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన జాతీయ కార్మిక సంఘాల కృషి

- జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ మార్పుకు అంగీకరించిన సిఐఎల్.
- ఇకనుంచి జనరల్ అసిస్టెంట్లుగా పేరు మార్పు.
- యావత్ బొగ్గు పరిశ్రమలోనే జరుగునున్న పేరు మార్పు.




కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్)- బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్ ల పేరు మార్పు చేయాలని జాతీయ కార్మిక సంఘాల నాయకులు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించినట్లు అయింది. ఈ మేరకు శుక్రవారం కోల్ ఇండియా యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.ఈనెల 7వ తేదీన బిఎంఎస్ జాతీయ నాయకులు కె లక్ష్మ రెడ్డి కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అధికారులకు జెబిసిసిఐ సమావేశంలో ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవ్ నాయక్ విడుదల చేసిన కథనాన్ని నేటి సూర్య దినపత్రికలో ఈనెల 8వ తేదీన ప్రచురుంచిన విషయం పాఠకులకు విదితమే.ఈ పేరు మార్పుకు కోల్ ఇండియా స్థాయిలో ప్రతిసారి జరుగుతున్న స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశంలో జాతీయ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తూ వచ్చాయి. బొగ్గు పరిశ్రమ ప్రారంభమైన వాటి నుండి ఆ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను జనరల్ మజ్దూర్లు గా పిలవబడుతున్నారు. జనరల్ మజ్దూర్ల పేర్లు మార్చాలంటూ కార్మిక సంఘాల నాయకులు చేస్తున్న డిమాండ్ల మేరకు జనరల్ అసిస్టెంట్లుగా పేరు మార్చడం పట్ల కార్మిక వర్గం అక్షరం వ్యక్తం చేస్తుంది. కార్మికుల రంగంలో పనిచేస్తున్నబి ఎం ఎస్, ఏఐటియుసి, ఐఎన్టియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్, సిఐటియు వంటి కార్మిక సంఘాల నాయకుడు కూడా కార్మికు వర్గం దృష్టిలో తీసుకుపోయేందుకు విచిత్ర ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## పారా లీగల్ వాలంటీర్లతో సమీక్ష సమావేశం

-నల్సా స్కీమ్స్ ను సమర్థవంతంగా నిర్వహించండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- పారాలీగల్ వాలంటీర్ల తో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధాశ్రయం మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. నల్సా స్కీమ్స్ ను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి పేదవారికి న్యాయం అందలేదని బాధపడకూడదు అని అన్నారు. వివిధ చట్టాల పట్ల డిప్యూటీ కౌన్సిల్ పి నిరంజన్ రావు, న్యాయవాదులు జి. రామచంద్ర రెడ్డి, షాజహాన్ పర్వీన్, జి.సునంద, మెండు రాజమల్లు, పార్వతి, మహాలక్ష్మి ,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడాపోటీలు దోహదం.

- జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా ఖ్యాతిని చాటాలి.
- వసతులు కల్పించి క్రీడాకారులను ప్రభుత్వం పోత్సహించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్ న్యూస్)- క్రీడలతో సమైక్య భావన, యూవకుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఆర్గనైజర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ మారుమూల ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటిలు దోహద పడతాయని తెలిపారు. యువకులు అసాంఘిక శక్తులవైపు ఆకర్షతం కాకుండా చదువులు, క్రీడా, సాంస్కృతిక రంగాలవైపు దృష్టిసారించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఓడిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపుకోసం మరింత కృషి చేయాలని కోరారు. క్రీడలు, సాంస్కృతిక రంగాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, అన్ని ప్రాంతాల్లో క్రీడామైదానాలు, ఆట వస్తువులను సమకూర్చాలని కోరారు. కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ , నాయకులు నేరెళ్ల రమేష్, చల్ల భాస్కర్ పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన నిరసన



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ ఎన్ఎండిసి ప్లాంట్ గేట్ ముందు శుక్రవారం రెండవ రోజు కూడా కార్మికులు నల్ల బ్యాడ్జీలతో, యూనియన్ జెండాలతో నిరసన తెలిపారు.పే రివిజన్ వెంటనే ప్రకటించాలని,పాల్వంచ యూనిట్ ను పునరుద్దరణ చేపట్టాలని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి యూనియన్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సెక్రటరీ బాలు నాయక్, ఉపాధ్యక్షుడు వీరభద్రం, జాయింట్ సెక్రటరీ అగరత్తయ్య నాగేశ్వరరావు లక్ష్మణ్ లాలేంధర్, సుబ్రహ్మణ్యం సిఐటీయు ఉపేష్, మహిళా కార్మికులు రుక్యా ,శీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలం కోయగూడెంలో గ్రామ సమీపంలో ట్రాక్టర్ కింద పడి శుక్రవారం సాయంత్రం ఓ వ్యక్తి మృతి చెందాడు. మద్రాస్ తండా గ్రామానికి చెందిన ముత్తి ముతీష్ ట్రాక్టర్ నడుపుతుండగా ఫీట్స్ రావడంతో ట్రాక్టర్ అదుపుతప్పి దాని కింద పడిపోవడంతో మృతి చెందినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పోస్ట్ ఆఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన మెడ రమేష్ అనారోగ్య కారణంగా మరణించినాడు. అతను బేతంపూడి గ్రామ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు సంవత్సరానికి రూ 436/- పిఎంజేజేబివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా) కట్టినాడు. మరణంతరం నామిని అయినా భార్య మెడ విజయ కు ఇన్స్పెక్టర్ అఫ్ పోస్ట్స్ ఇల్లందు చిన యాకయ్య రూ 2 లక్షలు ల ప్రమాద భీమా మొత్తాన్ని అందజేసారు. తపాలా శాఖ లో చాలా తక్కువ ప్రీమియం తో ఎక్కువ మొత్తం లో భీమా ఇన్సూరెన్సు, పొదుపు పథకాల గురించి ప్రజలకువివరించారు.పోస్ట్ ఆఫీస్ లో అందుబాటులో ఉన్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో బేతంపూడి బీపీఎం జి .శ్రీను, ఏబిపిఏం శరణ్య, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ సైన్స్ డే



**- విద్యార్థుల జీవితంలో సైన్స్ పాత్ర కీలకం**
**- జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు**
**-నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్ దినోత్సవం**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- స్థానిక నెహ్రూనగర్ నారాయణ పాఠశాలలో రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన శాస్త్రవేత్త, ప్రతిష్టాత్మక నోబెల్ ప్రైజ్ విజేత చంద్రశేఖర్ వెంకటరామన్ భౌతిక శాస్త్రంలో చేసిన అపార సేవలకు గుర్తుగా ప్రతియేటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు అకాడమిక్ ఫెయిర్ నిర్వహించారు. నారాయణ పాఠశాల పాల్వంచ శాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు, విశిష్ట అతిధిగా కొత్తగూడెం పాలిటెక్నిక్ కళాశాల హెచ్.ఓ.డి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి సి.వి.రామం చిత్రపటానికి పూలమాల వేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి చలపతిరాజు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేమని, ఆధునిక సమాజంలో సైన్స్ పాత్ర కీలకం అని, ఈ ప్రపంచాన్ని శాసిస్తుంది, నడిపిస్తుంది సైన్స్ మాత్రమే అని, పాల్వంచ నారాయణ పాఠశాలలో అద్భుతంగా అకాడమిక్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికితీయడానికి ఇది ఒక మంచి ప్రయత్నమని, పాల్వంచ నారాయణ పాఠశాల విద్యార్థులకు పోటీతత్వాన్ని పెంచేవిధంగా చక్కనివిద్యా ప్రణాళిక చేసి అమలు పరుస్తున్న నారాయణ యాజమాన్యాన్ని అభినందించారు. ఖమ్మం నారాయణ పాఠశాలల ఏజీఎం యోగ రాంకీ మాట్లాడుతూ పోటీ తత్వంతో విద్యార్థులలో మేధోవికాసం పెరుగుతుందని, సైన్స్ ప్రాజెక్టులకు తమ నారాయణ విద్యాసంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పాల్వంచ బ్రాంచ్ సిబ్బందిని, తల్లితండ్రులను అభినందించారు, విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రశంసించారు. ఈ అకాడమిక్ ఫెయిర్ ప్రదర్శన కార్యక్రమంలో అన్ని తరగతుల విద్యార్థులు టీచర్ల సహకారంతో రూపొందించిన ప్రాజెక్టులను విచ్చేసిన అతిథులకు, విద్యార్థిని విద్యార్థులకు, తల్లితండ్రులకు వివరిస్తూ తమ అద్భుత ప్రతిభను చాటుకున్నారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందచేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెడల్స్ , సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఖమ్మం జోన్ ఈ చాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మి, ఈ టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఈ-టెక్నో ఏ.డి రామకృష్ణ, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ, సురేష్, రమేష్, అనూష, దీప్తి, రహీమా, కళ్యాణి, శైలజ, శ్రీలత, ఉషా, అఫ్రీన్, జాహ్నవి, నాగరాణి, వినయ్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డెను పరంమర్శించిన ఏఐటీయూసీ నాయకులు

**-అస్వస్థతకు కారణమైన సెక్యూరిటీ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలి**
**-గార్డుకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి మణుగూరు ఏరియాలో డ్యూటీ కి సంబంధం లేని ఇతర సివిల్ పనులు చేపించడం వల్ల అస్వస్థతకు గురై కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న పి వీరబాబు అనే ప్రైవేటు సెక్యూరిటీ గార్డెను శుక్రవారం ఏఐటియుసి నాయకులు పరామర్శించారు. సంఘటనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణా ఫర్, మణుగూరు ఏరియా కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి ప్రస్తుతం పిట్ ఉండి మణుగూరు ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న పి వీరబాబును మరి కొంతమంది సెక్యూరిటీ గాడ్స్ పై మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే శ్రీనివాసరావు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని, గురువారం నాడు మణుగూరు ఓసి 2 దగ్గర అటవీ ప్రాంతంలో సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ వారు చేయవలసిన పనులను ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లతో చేపించారని దీని ఫలితంగా పి వీరబాబుకి గతంలో సర్జరీ అయిన ప్రదేశంలో ఒత్తిడి పెరిగి తీవ్ర అస్వస్థకు గురి కావడంతో మణుగూరు ఏరియా హాస్పిటల్ నుండి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు రిఫర్ చేసి వైద్యం చేస్తున్నట్లుగా ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. సింగరేణిలో సంస్థను రక్షించే పనిలో విధులు నిర్వహించే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులతో వారి డ్యూటీలకు సంబంధం లేని ఇతర పనులను అప్పగించి అనారోగ్యం పాలు కావడానికి కారణమైన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సెక్యూరిటీ విభాగంలో కొంతమంది అధికారులు ప్రైవేటు గార్డుల పట్ల చిన్న చూపు చూడడం, వారితో ఇంటి పనులు వంట పనులు సొంత పనులు చేయించుకోవడం, డ్యూటీకి సంబంధం లేని ఇతర పనులు చేపిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పి వీరబాబు కు పూర్తిగా తగ్గేవరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్స కాలానికి నష్టపరిహారం చెల్లించి మరియు వేతనం కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాజు, ప్రవీన్, సాయిరాం, నాగరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్యను సన్మానించిన ఏరియా నాయకులు ఉద్యోగులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో జూనియర్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే రాజయ్య పదవీ విరమణ మహోత్సవం వి.శ్రీనివాస్ సెక్యూరిటీ ఆఫీసర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ,టూ టౌన్ సి.ఐ రమేష్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజయ్య సెక్యూరిటీ విభాగంలో అంచలంచెలుగా ఎదిగి జూనియర్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తూ సింగరేణి ఆస్తులు కాపాడడంలో వారు సిద్ధహస్తులని కొనియాడారు. రాజయ్యకు రిటైర్మెంట్ జీవితం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, వారి శేష జీవితం కుటుంబంతో కలిసి ప్రశాంత వాతావరణంలో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, ఏఐటియుసి రాంబాబు ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ ఎస్ లక్ష్మణరావు, నాయకులు హనుక్రాజ్, మైస రాజేష్, జనార్దన్ రావు, రమేష్ బాబు, పి విజయ్, బాలాజీ చంద్రశేఖర రావు సీతారాం మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య కుటుంబ సభ్యులు ఇతర ఏరియా సెక్యూరిటీ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# టిజిఎస్డబ్ల్యుఆర్ కళాశాలలో క్రీడల ముగింపు వేడుకలు...

**-హాజరైన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి...**




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ పట్టణంలో టీ జి ఎస్ డబ్ల్యూ గురుకుల మహిళా డిగ్రీ కొత్తగూడెం కళాశాలలో శుక్రవారం నిర్వహించినటువంటి వార్షిక క్రీడా పోటీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగ పాల్గొని క్రీడా నైపుణ్యతను కనబరిచారు. క్రీడా స్ఫూర్తితో ఎంతో హోరాహోరీగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్ క్రీడలు కొనసాగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చాలా చక్కటి ప్రతిభ కనబరిచారని కొనియాడారు,కొంత మంది పిల్లలకు మన ఒలంపిక్ అసోసియేషన్ లో ఉన్న కోచెస్ తో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసి వారి నైపుణ్యాన్ని పెంపొందించి, రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొనటానికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు ,ఇంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలతో పాటు చదువులో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి,వైస్ ప్రిన్సిపాల్ జస్విత,ప్రిన్సిపాల్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సైన్స్ డే.

**-ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు.**
**-అభినందించిన కేటీపీఎస్ సీఈ ప్రభాకర్ రావు,**




**నవభారత్ జీఎం రామారావు.**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-స్థానిక కే యల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సైన్సు డే సందర్భంగా సైన్స్ ఎక్సపో 2కె 25 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథి గా కేటీపీస్ చీఫ్ ఇంజనీర్ యం ప్రభాకర్ రావు, గౌరవ అతిథి గా నవ పవర్ స్టేషన్ జీఎం బి రామా రావు , ముఖ్య అతిథి గా జిల్లా సైన్సు అధికారి యస్ చలపతి రాజు, కొత్తగూడెం గవర్నమెంట్ పాలిటెక్నిక్ అధ్యాపకులు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో యం ప్రభాకర్ రావు నేషనల్ సైన్సు డే యొక్క విశిష్టతను నేటి ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు సామాజిక, దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన సందేశంలో తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్ పర్సన్ కె.నాగమణి మాట్లాడుతూ కే యల్ ఆర్ విద్యాసంస్థల విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అవసరమగు సదుపాయాలు కల్పించడానికి విశేష కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ప్రదర్శించిన ఉత్తమ ప్రాజెక్టు లకు రూ 25,వేలు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డా కె.రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లు, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాచిన పేట చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**-నిందితున్ని కోర్టుకు హాజరు పరచిన ఎస్సై బాధావత్ రవి**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని మాచిన పేట గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన చోరీ కేసును జూలూరుపాడు పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. చోరీ చేసింది ఖమ్మం అగ్రహారం కాలనీ కి చెందిన ఎస్ కె నదీమ్ పాషా గా గుర్తించారు. జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి వివరాలు వెల్లడించారు. శుక్రవారం జూలూరుపాడు ఒంటిగుడిసె క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో బైక్ పై అనుమానస్పదంగా ఓ వ్యక్తి కనిపించాడని,అతనిని నిలిపి వివరాలు అడుగగా పొంతనలేని సమాధానం ఇవ్వడంతో అ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయట పడిందని తెలిపారు. ఆ వ్యక్తి ఖమ్మం అగ్రహారం వాసిగా చెప్పాడని,మంగళవారం మాచిన పేటలా చోరీ చేసింది తానే నని అంగీకరించాడని ఎస్సై బాధావత్ రవి పేర్కొన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరిచ్చినట్లు ఎస్సై రవి వెల్లడించారు.

# గుమ్మడి నరసయ్యను విమర్శించే అర్హత పిత్త పరుగులకు లేదు

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల పార్టీ నేతలు.**




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్). గుమ్మడి నరసయ్యను విమర్శించే అర్హత ఈ పిత్తపరులకు లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ నేతలు విమర్శించారు. శుక్రవారం స్థానిక కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాజకీయంగా దిగజారిన %శ్రీ% మీ బతుకులు ప్రజలకు తెలియనిది కాదని,అధికారం,పైరవీల కోసం జెండాలను చొక్కాల్లా మార్చే భానోత్ రాంబాబు,మూతి కృష్ణ, సూర్ణపాక సత్యనారాయణ,పడిదల నవీన్ లు నోరు అదుపులో పెట్టుకోవాలని వారు హెచ్చరించారు.ఆదర్శ విప్లవ విలువలు కలిగిన గుమ్మడి నరసయ్య ను విమర్శించే నైతిక అర్హత జెండాలు మార్చి తమ ప్రయోజనాల కోసం రాజకీయ కూలీలుగా మారి అవకాశవాదంగా వ్యవహరించే కొంతమంది కాంగ్రెస్ చోటా బాబులకు లేదని సీపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు మండల కార్యదర్శి పూనెం కుమార్,మండల నాయకులు సూర్ణపాక రామ్మూర్తి,ఇస్లావత్ కోటేష్,ఆవుల కిరణ్,బండారి సత్యం,వజ్జ వీరభద్రం అన్నారు.ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందించిన ఆదర్శ నాయకుడు,ఎర్రజెండా ముద్దుబిడ్డ, ఆదివాసి ఆణిముత్యం మచ్చలేని మట్టి మనిషి,దేశం గర్వించదగిన ఆదర్శ విలువలను పాటించిన గుమ్మడి నరసయ్యకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా అపవాదం మూటకట్టుకున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనపై వచ్చిన విమర్శలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం అందరికీ విదితమేనన్నారు.ప్రజాపాలనంటూ ప్రజలు ఎప్పుడైనా మా ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవచ్చు అని ఇనప కంచలు తొలగించిన రేవంత్ రెడ్డి గుమ్మడి నరసయ్య లాంటి వ్యక్తి ఎన్నిసార్లు ప్రగతి భవన్ చుట్టూ,సీఎం నివాసం చుట్టూ తిరిగినా పట్టించుకోలేదనే వాస్తవం వెలుగులోకి వచ్చిన సందర్భంలో వచ్చిన విమర్శలను జీర్ణించుకోలేని కొంతమంది కాంగ్రెస్ పార్టీ చోటా నాయకులు వాస్తవాలను గుర్తించకుండా కవ్వింపు చర్యలకు తెర లేపుతున్నారని విమర్శించారు.ఈ విషయాన్ని మేము ఎదుర్కోవడానికి సిద్ధంగానే ఉన్నాం అని తెలిపారు. ఇప్పటివరకు ఓపికను ప్రదర్శిస్తున్నాం. రాజకీయ విలువలను పాటిస్తున్నాం. రాజకీయంగా దిగజారిన బానోతు రాంబాబు,మూతి కృష్ణ,సూర్ణపాక సత్యనారాయణ, పడిదల నవీన్ లు తమ స్థాయికి తగినట్లుగా వ్యవహరించకుండా కల్లు తాగిన కోతుల్లా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఇల్లందులో అసలు అభివృద్ధి జరగలేదని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నరసయ్యకు అపాయింట్మెంట్ తీసుకోవడం తెలియదా,ఎంఎల్ పార్టీ తోక పార్టీ అంటూ విచక్షణ రహితంగా వారు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియని రీతిలో మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నారని,ఇల్లందు అభివృద్ధికి ఎంఎల్ పార్టీ చేసిన కృషి ఎంత ఉందో బహిరంగ చర్చకు మేము సవాల్ చేస్తున్నాం. ప్రజల సమక్షంలో ఎవరు ఏం సాధించారో ఎవరు ఏతోక పట్టి ప్రయాణం చేస్తున్నారో తేల్చుకుందాం అని సవాల్ విసిరారు.ఎంఎల్ పార్టీ నీడన బతికిన వారే నేడు జెండాలు మార్చి ఏ అభివృద్ధి చేయలేదని విమర్శిస్తుంటే హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు. ఐదేండ్లకు ఒకసారి జెండాలు మార్చడం వారి అభిష్టం కావచ్చు కానీ గుమ్మడి నరసయ్య లాంటి వ్యక్తిని తమ ఇష్టానుసారంగా అర్థం లేని మాటలతో విమర్శిస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు యదళ్ళపల్లి సావిత్రి, కోటయ్య,జూకంటి గాంధీ, గాదె సత్యనారాయణ,తెలే లక్ష్మయ్య, మోడెం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా ఆలోచించండి. శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయండి.

**-షేఖ్ అబ్దుల్ బాసిత్.**




కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- మోడ్రన్ ఇఖ్రా స్కూల్ రామవరం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.విరామన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు గురించి చక్కగా వివరించారు.సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు, సార్ సి వి రామన్, ఎ బి జె అబ్దుల్ కలాం, సుభాష్ చంద్రబోస్, మేరీ విలీయం, చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. వారి భాట లో నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి.విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని గురించి తెలుపుతూ చేసిన నృత్యం గానం విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మీ, జేఫీషా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు కొట్టి,పెద్దల కడుపు నింపుతున్నమోడీ ప్రభుత్వం.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్). కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మిక, కర్షక, పేదలను పూర్తిగా విస్మరించ్చారని, పేదల కడుపు కొట్టి, కార్పొరేట్ ల కడుపు నింపుతున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ ఆరోపించారు.ఇల్లందు సీఐటీయూ కార్యాలయం లో శుక్రవారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై జరిగిన సదస్సు లో ఏజే రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ దృష్టిలో దేశమంటే అంబాని, అదానీలే తప్ప,సామాన్య ప్రజలు కాదని,కేంద్ర ప్రభుత్వం తరఫున ఎనిమిదవ సారి పార్లమెంట్ లో పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చేదిగా ఉన్నదని,కష్టజీవులకు ఏమాత్రం ఉపయోగపడనిదిగా ఉన్నదని అన్నారు.నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురుజాడ సూక్తి ని ఉటంకిస్తూ మాట్లాడారని,కానీ సమాజ సంపదలో సృష్టికర్తలు గా ఉన్న కార్మికులు,వ్యవసాయ కూలీల,రైతాంగానికి ఊరట ఇచ్చే విధంగా కొత్త పథకాల ప్రకటన కానీ,వారి కొనుగోలు శక్తి పెంచే నిర్ణయాలు కానీ ఈ బడ్జెట్ లో లేవన్నారు. అనేక రూపాలలో పరోక్ష పన్నులను భారీగా విధించారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే సంపదని నగరాలకు తరలిస్తున్నారని,పట్టణాల్లో ప్రజలకు ఇచ్చే మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వ,ప్రవేట్ భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయం ఈ బడ్జెట్ లో ఉన్నదని ఆయన అన్నారు.ప్రపంచ బ్యాంక్,అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల మార్గ దర్శకత్వం లో విధానాలు పాలకులు రూపకల్పన చేస్తున్నారని,ఈ విధానాలు కాకులని కొట్టి గద్దలకు వేసే విధంగా ఉన్నాయని అన్నారు.ైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని అనేక ఆందోళనలు జరుగుతున్నా ఈ బడ్జెట్పైమాత్రం పట్టించుకోలేదని,పైగా మూడు నల్ల వ్యవసాయ చట్టాల్ని దొడ్డి దోవన అమలు చేయడానికి ఈ బడ్జెట్ మార్గం వేసిందని అన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుండి అమలుకు పూనుకున్నారని అన్నారు.మరో పక్క కార్మిక వర్గం తమకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని,సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని పెద్ద ఎత్తున సమ్మెలు,పోరాటాలు చేస్తుంటే పరిగణన లోనికి తీసుకోలేదని అన్నారు.ధరల స్థిరీకరణ కి ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు.ప్రజా వ్యతిరేఖ నిర్ణయాల అమలుకు ఈ బడ్జెట్ ఉతమిస్తున్నదని,బడ్జెట్ లో సవరణలు చేసి తగిన విధంగా కేటాయింపులు చేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.ఇటువంటి విధానాలు అమలు చేసిన పాలకులను శ్రీలంక లో గత సంవత్సరం చివరిలో జరిగిన అధ్యక్ష,పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ప్రజల తరఫున పోరాడుతున్న కమ్యూనిస్టులను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించారని అన్నారు.మన దేశంలో కూడా ఇటువంటి పరిణామాలు జరగడానికి ఎంతోకాలం పట్టదని,ఈ విధానాలుకు వ్యతిరేఖంగా ప్రజలంతా ఐక్యమై ఉద్యమాలు చేస్తే అటువంటి రోజు వస్తున్నాదన్నారు.ఈ సదస్సు లో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, ఈసం వెంకటమ్మ, సుల్తాన, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యూ,మన్నెం మోహనరావు, నాగరాజు, మరియా, చింత రాంబాయి, ఆలేటి సంధ్య, ఫాతిమా,తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికులకు న్యాయ చైతన్య కార్యక్రమం



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం లో ఉన్న పివికే-5 బొగ్గు గనినీ జిల్లా న్యాయ సేవాదికారసంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం సందర్శించారు. అనంతరం బొగ్గు కొన్ని కార్మికులతో న్యాయ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాల పట్ల అవగాహన కల్పించారు. వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న బొగ్గు గని కార్మికులను న్యాయమూర్తి అభినందించారు. గని లోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి, రక్షణ చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, బి రవీందర్,ఏజెంట్ పివికే 5 మైన్,, డాక్టర్ డాక్టర్ ఎం వి ఎన్ శ్యాంప్రసాద్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్,హుమాయున్ ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ, సీతారాం ఐఎన్టియుసి నాయకులు, వి కృష్ణవేణి,కె అనుపమ మైనింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# దార నగేష్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి నిత్యావసరాల పంపిణి

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార నగేష్ ఆధ్వర్యంలో డిఎస్ఎస్ విఎంకే బాబు(దారా శ్రీనివాస్) డికే వాని దంపతుల ఈనెల 24 న వారి 26వ పెళ్లిరోజు జరుపుకున్న సందర్భంగా శుక్రవారం బీద కుటుంబానికి ఒక నెల నిత్య అవసర సరుకులు, టిక్కి బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో వారణాసి గిరి సభ్యులు పట్టణ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, కోషాధికారి నరేంద్రుల రిషి కుమార్, ఆర్గనైసింగ్ సెక్రటరీ గునిపాటి సుధాకర్, కొయ్యాడ నగేష్, కొయ్యాడ రాజ శేఖర్, ఉప్పల శ్రీనివాస రావు, కూర ప్రసాద్, దారా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి భయ్యా సర్వయ్యకు సిపిఎం నేతల ఘన నివాళులు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఎం పార్టీ మండల నేత పేదల పెన్నిధి భయ్యా సర్వయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్,పార్టీ శ్రేణులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల పెన్నిధి సర్వయ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా అనేక పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన నేత సర్వయ్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, సుల్తాన, ఆలేటి సంధ్య, ఈసం వెంకటమ్మ, మరియా, సర్వన్ కుమార్, బయ్యు అభిమన్యు, వజ్జ సురేష్ నాగరాజు సత్యనారాయణ కోరి భద్రు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిత్తశుద్దితో పని చేయాలి.....

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-మారుతున్న పోటీ వ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి.**

**–ఉన్న వనరులను ఉపయోగించుకొని పిల్లల జీవితాలు బాగు చేయడంలోనే మన విజయం ఉంటుంది**

**–జిల్లాలో డిఎస్సి–2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల బోధన శిక్షణ లో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆధునిక విద్యలో మార్పులను అవగతం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా ఉపాధ్యాయులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ కాలనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి–2024 ద్వారా ఇటీవల నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. బోధన అంశాలు తెలుగు, గణితం, ఇంగ్లీషు, ఈవీఎస్ బోధన, పాఠశాల, తరగతి గదులలో ఉన్న వనరులను సద్వినియోగం, స్వయంగా సౌకర్యాలు సృష్టించుకొని విద్యార్థులకు అందించే ఆధునిక విద్య వ్యవస్థ పై నూతన ఉపాధ్యాయులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను ఈ మూడు నెలల్లో బోధన అనుభవాలు, పాఠశాల పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య పై కొత్త టీచర్లు తమ, తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలోని మార్పులకు సమానంగా ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. మంచి చదువుతోనే అందరికీ సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగు తుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి వెలుగు నిచ్చే వారని, అసమానతలను తొలగించడంలో ఉపా ధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తు న్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహ నాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, మండల విద్యా శాఖ అధికారులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా శాస్త్రీయ దృక్పథం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**





వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలబడుతుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనలు చేపట్టడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడంతో పాటు శాస్త్రీయ దృక్పథం అల పడు తుందని ఆయన అన్నారు స్థానిక మమత ఆసుపత్రి రోడ్డు నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో శాస్త్ర ,సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించాలన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో తాను రూపొందించిన రామన్ ఎఫెక్ట్ గాను ఆసియా ఖండంలోనే తొలుతగా నోబుల్ బహుమతిని అందుకున్నారు. ఇదే రోజున రామన్ ఎఫెక్ట్ ప్రకటన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నేడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని బహిర్గతం చేసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 221 వైజ్ఞానిక నమూనాలను ఆయన తిలకించారు. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్షిపణిలు అగ్ని, ఆకాష్, నమూనాలు మోర్సుకోడ్, పెరిస్కోప్ మానవ అవయవ ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఆకృతులను తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ద్వారా విద్యార్థులను విద్య తో పాటు సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. అనంతరం శ్రీ చైతన్య తెలంగాణ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన భావితరాలకు ఉపయోగపడేలా, నూతన విషయాల పట్ల అవగాహన కలిగి ఉండే విధంగా ఉందన్నారు. తగ్గిపోతున్న ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన నమూనాలతో పాటు విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలు వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం చేతన్ మాధూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టి.ఎల్.ఎన్. శర్మ, ఏడుకొండలు వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి ఐ.పీ.ఎల్ ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి, డీన్స్ కెవిఆర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మీ సేవల్లో విజిలెన్స్ తనిఖీలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ ( టీజీఎస్టీఎస్) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీనిలో భాగంగా వరంగల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని ఖమ్మం జిల్లాలో శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి మీసేవ కేంద్రంలో తనిఖీలు చేశారు. తహశీల్దారు రాంప్రసాద్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ క్రాంతి సమక్షంలో మీసేవ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలే అమలవుతున్నాయా? లేక అధికంగా వసూలు చేస్తున్నారా..? మీసేవ కేంద్రాల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సకాలంలో జమ అవుతుందా..? లేదా..?, రికార్డుల నిర్వహణ తీరు ఎలా ఉంది? అనే అంశాలపై ఆరా తీశారు. ఏ మీసేవ కేంద్రంలోనైనా ప్రభుత్వం నిర్ధారించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ సర్వీసెస్ కు ఎంత ఫీజు వసూలు చేయాలో మీసేవ కేంద్రాల్లో డిస్ ప్లే చేయాలని విజిలెన్స్ అధికారులు సూచించారు. వీటిలో ఏ నిబంధనను ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.



## కే పి ఆర్ గౌతమ్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





స్థానిక కే.పి.ర్ గౌతమ్ పాఠశాలలో శుక్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని విద్యార్థులు అత్యంత అద్భుతంగా సైన్స్ సంబంధిత ప్రాజెక్టులు రూపొందించి ఎగ్జిబిషన్ నిర్వహించి ఆహుతుల్ని ఆకట్టుకునేలా ప్రదర్శిం చడం జరిగి ంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఆశ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ , మరియు స్థానిక మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వర్ రావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థుల ద్వారా వాటి యొక్క ఉపయోగం ,పని విధానం తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్ల్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇటువంటి సైన్స్ సంబంధిత ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక పాటు సమాజానికి అవసరమయ్యే కొత్తతరం ఆలోచనలు అందుతాయని తద్వారా మానవజాతి మనుగడకు మెరుగైన, సౌకర్యవంతమైన విధానాలను కనిపెట్టవచ్చని తెలిపారు ..ఎందరో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా నేడు అనేక రంగాలలో మనం అత్యంత సౌకర్యవంతమైన సేవలను పొందుతున్నామని తెలిపారు.. సుమారు 850 రకాల ప్రాజెక్ట్స్ తయారు చేసినటువంటి విద్యార్థులను దానికి సహకరించిన వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది . ఈ సైన్స్ ఫెయిర్ లో ప్రముఖంగా అంతరిక్ష నమూనా ,భవిష్యత్తు రాకెట్ ప్రయోగాలు,, సోలార్ ద్వారా పొందగలిగే సేవలు ,గ్లోబల్ వార్మింగ్ ,థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్స్ , హైడ్రోజన్ ద్వారా నడిచే యంత్రాలు , రోబోట్స్ ఇలా అనేక రకమైన ప్రదర్శనలు ఉంచడం జరిగింది ..ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కొప్పుల ప్రసాద్ రెడ్డి,మందపాటి ప్రభాకర్ రెడ్డి ,ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

## యువ సేవా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

**-పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్**




సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: శుక్రవారం నాడు యువసేవ సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ చేతుల మీదగా దాతల సహకారంతో 2000 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ యువసేవ సమితి ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అతి చిన్న వయసులో ఇంతటి గొప్ప పనులు చేయడానికి పూను కోవటం ఆర్థిక బలము లేనప్పటికిని సేవ చేయాలని మనో ధైర్యంతో ముందుకు సాగుతున్న ఈ యువ సేవ సమితికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను అని జరగబోయే ఎగ్జామ్స్ మంచి మార్కులు తెచ్చుకొని మీకు, మీ తల్లిదండ్రులకు ఉన్నత స్థాయి తేవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సేవ సమితి ఇంచార్జ్ తన్నీరు మురళి , కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు గాది చెన్నారావు , సొసైటీ చైర్మన్ చల్లగల కృష్ణయ్య , ఏంసి చైర్మన్ దోమ ఆనంద్ , ఖమ్మం జిల్లా బీసీ సంఘం నాయకులు నారాయణవరపు శ్రీనివాస్ , యువ సేవా సమితి సభ్యులు అభిలాష్, సిమ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడా దినోత్సవం పోటీలు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: మండల పరిధిలోని గంగారం లోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు మూడు రోజులపాటు జరిగే క్రీడా దినోత్సవం పోటీలు కళాశాల క్రీడా ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ పూటుకూరి. శేషారత్నకుమారి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు బి.టెక్, యంబి , డిప్లొమా విద్యార్థినీ,విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడలు వాలీబాల్, క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ మొదలగు అనేక క్రీడలు బాలురకు మరియు బాలికలకు విడివిడిగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపినారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కర్స్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల శరీరం ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉంటుందని క్రీడలు ఆడటం ద్వారా విద్యార్థినీ,విద్యార్థులు జట్టుకృషి నైపుణ్యాలను నేర్చుకుంటారని క్రీడలు మన దృష్టిని మరియు ఏకాగ్రతను పెంచుతుందని మన భారతదేశం అంతటా క్రీడలు ఆడతారని తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను వెలికితీయాలని ఒక సదుద్దేశంతో ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ కళాశాల క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయటం జరుగుతుందని అన్నారు .



ఈ కార్యక్రమంలో సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి. పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి. అన్విద, వర్చువల్ గా మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రీడా నైపుణ్యంతో పాటు మానసిక వికాసం, శారీరక దృఢత్వం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కర్స్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి. శేషారత్నకుమారి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేశిరె డ్డి.రఘుపతి రెడ్డి , స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్లు, అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, పాలిటెక్నిక్ కళాశాల హెచ్ ఓ ఎస్ లు, డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దర్జీల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... పెనుబల్లి మండల కేంద్రంలో వి య్యం బంజర్ రింగ్ సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో టైలర్స్ డే కార్యక్రమం తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ మండల అధ్యక్షుడు ఎస్ కే బాషా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతి రావు మాట్లాడుతూ.. రెడీమేడ్ దుస్తులతో గిరాకీ తగ్గిందని టైలరింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి కృషి చేయడం లేదని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బ్యాంకు రుణాలు అందిస్తే టైలరింగ్ రంగం రాబోయే రోజుల్లో కొంత మెరుగ్గా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడీమేడ్ రాకతో ఉపాధి కోల్పోయిన టైలర్స్ కి ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్పిటల్లో ఇతర ప్రభుత్వ రంగాల్లో యూనిఫామ్ వంటి పనులు టైలర్స్ కి ఇచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం టైలర్స్ కి ఉపాధి కల్పించడంలో సరైన ఆలోచన చేయాలన్నారు. టైలర్స్ కు ఉచితంగా కరెంటు హెల్త్ కార్డు కుట్టు మిషన్లు అందించే వారి కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టైలరింగ్ చాలామంది మహిళలు స్వయం ఉపాధిగా మలుచుకుంటున్నారని టైలర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. నివాస స్థలాలతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. చేనేత కార్మికుల మాదిరిగానే 50 సంవత్సరాలకు లకు పింఛన్లు పిల్లల చదువులకు ఫీజులు చెల్లింపులు రాయితీలు, టైలరింగ్ షాపులకు కరెంట్ చార్జీల విధింపులు రాయితీలు కల్పించాలని మహిళలు కూడా అన్ని రకాలుగా టైలరింగ్ లో రాణిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వారిని వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి , బాజీ, నాగేశ్వరరావు ,స్వర్ణం సత్యనారాయణ ,ఎస్కే అబ్దుల్, బుర్రి వెంకటేశ్వరరావు, జానీ ,గౌస్, అబ్దుల్ గఫూర్, బాలకృష్ణ, సుబ్బారావు, తడికమల చిరంజీవి ,ఖండేసత్యం తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా వెంకటేశ్వరరావును పరామర్శించిన నాగండ్ల శివానంద



వైరాసూర్యమేజర్ న్యూస్:: కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు ను పలువురు రాజకీయ నాయకులు జర్నలిస్టులు పరామర్శించారు ఇటీవల వెంకటేశ్వరరావు తండ్రి గుత్తా అనంతరామయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే శుక్రవారం జన్నారంలో స్వగృహంలో గుత్తా అనంతరామయ్య చిత్రపటానికి టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద నాయకులు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ పాత్రికేయులు కొండపల్లి శ్రీనివాసరావు వై బుచ్చి రామారావు నాయకులు గారపాటి అశోక్ కట్ట నాగేశ్వరరావు గుత్తా నాగేశ్వరరావు జాలాది నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బోనకల్ లోని షైన్ హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితవిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ అన్సర్ పాషా సతీమణి షిరీ ఫర్హద్, ప్రిన్సిపాల్ పుచ్చకాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.. సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ దీపా ప్రసీత, ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు, వెంకటరావు, శ్రీదేవి, బిందు, శ్వేత, విజయలక్ష్మి, వాణి శైలజ, శ్రీవాణి, షాజహాన్, మధులత, మమత, పద్మావతి, శ్రీనిజ,మల్లేశ్వరి, సైదాబీ, కమల, బీబీ, మేరీ కుట్టి పీఈటి రాజశేఖర్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భవితకు పునాది విద్య

**-సూర్యదేవర అజిత**




ఖమ్మం, సూర్య)మేజర్ న్యూస్): సమాజ ప్రగతికి విద్య పునాది, విద్య ద్వారానే జగతి ప్రగతి మార్గాన పయనిస్తుందని బాలాజీనగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సూర్యదేవర అజిత అన్నారు. శుక్రవారం బాలాజీనగర్ ఉన్నత పాఠశాల పదవ తరగతికి చెందిన 24 మంది విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షల సామాగ్రి పంపిణీ కార్యక్రమం లో పాల్గొని అజిత మాట్లాడారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్నాయని, విద్యార్థులు పదవతరగతిలో మంచిఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయిని అజిత విద్యార్థులను కోరారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అన్నివేళలా అండదండలు అందిస్తుందని ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ పరిశపుల్లయ్య చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్యాంసుందర్, రాములు, భారతి, కస్తూరిగాంధీ, ఝాన్సీ రాణి, రాజశేఖర్, కైలాసరావు, నాగిరెడ్డి, శేఖర్ బాబు, రజియాభాను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవం





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను పెనుబల్లి మండలం మండాలపాడులో నిర్వహించారు. మండాలపాడు గ్రామంలో కొలువైయున్న శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమంలో శుక్రవారం విశ్వబ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో కొలుపులు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మండాలపాడు గ్రామ ప్రజలు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఇంజీనియస్-2025 వేడుకలు

–"యం.వి.మధుసూధన్ డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఈ సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ చే నేషనల్ సైన్స్ డే ప్రారంభోత్సవం "



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనియస్–2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యం.వి.మధుసూదన్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఈ సెరికల్చర్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు , కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.రెజొనెన్స్ శ్రీనగర్ ఇంజీనియస్–2025 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యం.వి.మధుసూదన్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఈ –సెరికల్చర్ మాట్లాడుతూ, విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి భారతదేశ అభివృద్ధికి దిక్సూచి కావాలని తెలియజేస్తూ సర్ సి.వి.రామన్ భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకవెళ్ళి 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందించాడన్నారు. భారత శాస్త్రవేత్తల మేధస్సు అమోఘం అంటూ భారతదేశ ఆవిష్కరణలకు ప్రపంచంలో గొప్ప గౌరవం ఉందంటూ విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్‌కు తీసుకవెళ్ళి ప్రత్యక్ష అనుభూతిని కల్పించుటకు హార్టికల్చర్‌ఈ –సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ తరుపున సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేసారు. మైక్రో, రైన్ ఇరిగేషన్స్‌ను విద్యార్థులు ప్రదర్శించడం అద్భుతంగా ఉందని జాతీయ, రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లలో రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని పెంచిందని అంటూ శ్రీనగర్ విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలకు గొప్ప వేదికను అందించిందన్నారు. విద్యార్థులంతా శాస్త్రీయమైన విజ్ఞానాన్ని పొందుతూ బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుతూ ఇక్కడికి ఆహ్వానించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న విజ్ఞాన కెరటం, భారతదేశ విజ్ఞాన యోదుడు సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామని, 2025 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా ఈ సంవత్సరం "సైన్స్ ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" అనే థీమ్‌ను తీసుకుందని ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను ఇది సూచిస్తుదన్నారు. సైన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైనదని విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచించపజేస్తూ ప్రయోగాత్మకంగా రూజువుచేయుటకు రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ముఖ్య అతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, విద్యార్థులను ప్రోత్సహించడం కోసం వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ క్విజ్ సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను సర్టిఫికేట్స్‌లను అందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే ఉత్సవాలు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ క్లబ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నేషనల్ సైన్స్ డే ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే ను ఫిబ్రవరి 28న జరుపుకుంటారని తెలిపారు. సైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ ప్రవీణ్ రామన్ ఎఫెక్ట్ ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా సైన్స్ లో నోబెల్ బహుమతి అందుకున్న మొదటి భారతీయుడు సి.వి.రామన్ అని డాక్టర్ రవి శంకర్ తెలిపారు. సైన్స్ డే సందర్భంగా కళాశాలలో క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి పొందిన విద్యార్థులు ఇందుప్రియ, శిరీష, శిల్ప , హారిక, లలిత. ద్వితీయ బహుమతి అందుకున్న వారు సుజాత, శ్రీదేవి, మీనాక్షి , ఇందు ,మానస . ఈ కార్యక్రమంలో రామకుమార స్వామి, శ్యామల దేవి, వెంకన్న, సూర్య లక్ష్మి ,అశోక్, గాయత్రి, సింధు, దీప్తి విద్యార్థులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

వైరాసూర్యమేజర్ న్యూస్::–



వైరా మండల పరిధిలో రెబ్బవరం గ్రామానికి చెందిన కాంపల్లి రేణుక ప్రసవ నొప్పులు రాగా 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బోనకల్ 108 సిబ్బంది కోట భాను సహన్ మిడిదిడ్డి మిథున్ చక్రవర్తి రెబ్బవరం చేరుకొని ప్రసవ వేదనతో ఉన్న గర్భిణీ స్త్రీని అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో వైరా వద్దకు రాగా నొప్పులు విపరీతం గా రావటం వలన అంబులెన్స్ లోనే ప్రసవించడం జరిగింది బాధితురాలికి 108 సిబ్బంది కాన్పు చేసి వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవల కోసం ఆసుపత్రిలో చేర్పడం జరిగింది ఈ కాన్పు లో రేణుకకు ఆడ శిశువు జన్మించడం జరిగింది తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

# ఉన్నత విలువల ఖని బాబు రాజేంద్ర ప్రసాద్

## –జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

## –డిసిసి కార్యాలయంలో 62వ వర్ధంతి వేడుకలు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



ఉన్నత విలువలు ప్రదర్శించి దేశ, విదేశీ ప్రముఖుల ప్రశంసలు అందుకున్న గొప్ప యోధుడు బాబూ రాజేంద్రప్రసాద్ చిరస్మరణీయుడు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు కొనియాడారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి, ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు డాక్టర్ బాబురాజేంద్ర ప్రసాద్ 62 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ భారతీయ రాజకీయ నాయకునిగా భారత జాతీయ కాంగ్రెస్ లో స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేరి, బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగినారని, జాతిపిత మహాత్మాగాంధీ మద్ధతుదారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం,1941 లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని, భారతరాజ్యాంగ ముసాయిదా సంఘానికి అధ్యక్షత వహించారని, 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యాంగం అవతరించిన తరువాత రాజ్యాంగ పరిషత్తు ద్వారా భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడి 1950 నుండి 1962 వరకు రాష్ట్రపతిగా కొనసాగారని, వారు రాష్ట్రపతిగా పక్షపాత ధోరని లేకుండా వ్యవహరించేందుకుగాను కాంగ్రెసు పార్టీ రాజకీయాలనుండి వైదొలగి కొత్త సాంప్రదాయాన్ని నెలకొల్పారని,భారతదేశపు అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేశారని కొనియాడారు.అటువంటి మహనీయులు చూపిన బాటలో నడవటమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా,సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, చామకూరి వెంకటనారాయణ, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,ఆర్.టి. ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, నగర ఓ .బి.సి.మైనారిటీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్, శంకర్ నాయక్, భూక్యా సురేష్ నాయక్, ఆలే సాయికిరణ్, నూకారపు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసి నల్లమోతు లక్ష్మయ్య,రజి భాయ్, ఫరీద్ ఖాద్రి,బలుసు లక్ష్మి ,భవాని,ఊరుకొండ చంద్రిక,యూసఫ్, జాకీర్, గోపాల్, బొమ్మ ఉదయ్, పర్వత శ్రీనివాస్, షేక్ పాషా, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూరి నాగరాజు,శేషరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా నిలుస్తాం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మరణించిన సోదరుడు దయ్యాల శ్రీనివాస్ కుటుంబ సభ్యుల పరిస్థితిని గమనించి జరగబోయే మరణానంతర కార్యక్రమాలకు తన వంతు సాయంగా కుటుంబ సభ్యులకు సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ బియ్యాన్ని అందించారు.

కుటుంబ సభ్యులను ఓదార్పుతూ దయ్యాల శ్రీనివాస్ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ ఇతర పార్టీల నేతలు ఎన్ని బెదిరింపులు, ప్రలోభాలు పెట్టినా కాంగ్రెస్ జెండా ను విడవని కార్యకర్త అని, అటువంటి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఒక కార్యకర్తగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మీరు అధైర్యపడవలసిన పనిలేదని అన్నారు.

# కీచక కాంట్రాక్ట్ లెక్చరర్ కఠినంగా శిక్షించాలి

**-మైనర్ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన లెక్చలర్ పై పోక్సో కేసు నమోదు చేయాలి**
**-విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేస్తే సహించం**
**- ఎస్.ఎఫ్. ఐ, ఏ.ఐ. ఎస్.ఎఫ్,పి.డి.ఎస్.యు - జార్జి రెడ్డి,,డి.వై.ఎఫ్. ఐ, ఐద్వా**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన కొందరు లెక్చరర్ లు వృత్తికే కళంకం తెస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి .ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రామకృష్ణజార్జిరెడ్డి పి.డి.ఎస్.యు.జిల్లా అధ్యక్షులు మంద సురేష్ పి.డి.ఎస్.యుజిల్లా కార్యదర్శి మస్తాన్‌జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డి.వై.ఎఫ్.ఐ.జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ పోటు కళావతి అన్నారు. ఇటీవల ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని ఇటువంటి లెక్చరర్ ను కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. శుక్రవారం వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవప్రదమైన లెక్చరర్ వృత్తిలో ఉండి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన లెక్చరర్ ఆ వృతికి మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని వారు మండిపడ్డారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అనుచితంగా ప్రవర్తించి మొత్తం లెక్చరర్ వృత్తినే భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. విద్యార్థినులను తమ వెకిలి చేష్టలతో వేధింపులకు గురిచేసి, విద్యార్థినులు కళాశాలకు రావాలంటేనే భయపడేలా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల జోరుకు ప్రభుత్వ విద్యా రంగం కుదేలై పోతుంటే దాన్ని రక్షించాల్సింది పోయి, భక్షిస్తుంటడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే కీచక లెక్చరర్ ను కఠినంగా శిక్షించి, లెక్చరర్ వృత్తి నుండి తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన లెక్చరర్ పై పోక్సో కేసు నమోదు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం 45 సంవత్సరాలు పైబడి ఉన్న వారిని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలు లెక్చరర్స్ గా నియమించాలని నిబంధనసున్న ఆ నిబంధనలను తుంగలో తొక్కడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు తక్షణమే కీచక లెక్చరర్ పై క్రిమినల్ కేసులు బనాయించి అరెస్టు చేయాలన్నారు లేనియెడల వామపక్ష విద్యార్థి యువజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు సుధాకర్ శివ అజయ్ మనోజ్ వినోద్ . వీరబాబు ప్రతాప్ రాకేష్ రాజు గోపి త్రినాథ్ మహేష్ తాటినిర్మల. వెంకటలక్ష్మి పూజిత నాగచులోచన బేగం అజిత అమరావతి పాల్గొన్నారు..

# ఎ ఐ టి యు సీ ఖమ్మం జిల్లా 4 వ, మహసభను జయ ప్రదం చేయండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 28 :**
పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ ఎ ఐ టి యు సి ఖమ్మం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం జరిగింది ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ మహబూబ్ బాయ్ మరియు సీనియర్ నాయకులు ఉప్పు నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ మార్చి ఒకటో తారీఖున ఖమ్మం పట్టణంలోని అల్లిపురం కొత్తగూడెం నందు జరిగే జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులను విజ్ఞప్తి చేశారు మహాసభలలో భవిష్యత్ కార్యక్రమాలను కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకున్నట్టు చెప్పారు ఇప్పటికే భవననిర్మాణ కార్మికులు ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయగానే కోరారు అలాగే నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నందు రావలసిన క్లైమ్సును గత పది పెండింగ్లో ఉన్నాయని వ్వ తక్షణమే చెల్లించాలని కోరారు అలాగే నిర్మాణరంగంలో కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన నిర్మాణ కార్మికుడికి సంక్షేమ బోర్డు నందు పత్తి నెల 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షల ఇవ్వాలని సహజ మరణం అయిదు లక్షలు పెంచాలని కోరారు అలాగే ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యులు దామాలదయాకర్ రావు భవననిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు ఎస్ కే జానీ మోర్తాల పిచ్చిరెడ్డి నందిగామ శీను వేల్పుల రవి జమలయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మేక జయమ్మ

**-కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ చేసే సేవనుబట్టే సమాజంలో గురువులకు గుర్తింపు**
**-ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది**
**-ఎంఈఓ జీ.వెంకట్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు**



**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**
: కామేపల్లి మండలం నెమలిపురి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేక జయమ్మ బాధ్యతాయుతంగా సమర్థవ ంతంగా విధులు నిర్వహించి సమగ్ర విద్యాభివృద్ధికి, సామాజిక అభ్యు న్నతికి పాటుపడి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు, గోవింద్రాల కాంప్లెక్స్ హెచ్ఎం డి. నాగేశ్వరరావు, కాంప్లెక్స్ సెక్రటరీ జి. లింగ నాయక్, సునావత్ వెంకన్న అన్నారు. గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం నిర్వహించిన హెచ్ఎం మేక జయమ్మ పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. జయమ్మకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జయమ్మ అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు పనిచేసి సమాజంలో తగిన గుర్తింపును పొందాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమై నదన్నారు. చేసే సేవను బట్టే సమాజంలో గురువులకు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నెమలిపురి తండా పూర్వపు హెచ్ఎం పోట్ల నాగేశ్వరరావు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి టీ. వెంకన్న, టీఎస్ టీటీఎఫ్ మండల అధ్యక్షులుజె. దేవ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుగులోతు బుజ్జి, పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాము, గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని జయమ్మ ను సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.

# బాలమణిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటో గ్రాఫర్ చిట్టెం రామారావు ప్రమీల దంపతుల కుమార్తె చిరంజీవి చిట్టెం బాలమణి పుష్పాలంకరణ వేడుక శుక్రవారం అన్నారుగూడెం గ్రామంలో స్థానిక మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఎంతో వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ చైర్మన్ వీర మోహనరెడ్డి,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి నరసింహారావు,బీసీ యువజన నాయకులు చిట్టెం నరసింహారావు, గోపిశెట్టి నాగేశ్వరరావు, భవాని,నరసింహారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవ ప్రగతికి మూలం సైన్స్

**-ప్రశ్నలకు ,పరిశోధనలకు సైన్స్, - విశ్వశాంతి లో జాతీయ సైన్స్ దినోత్సవం.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మానవ ప్రగతికి మూల కారణమైన జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో శుక్రవారం సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి . రామన్‌చేసిన గొప్ప శాస్త్రీయ పరిశోధన (రామన్ ఎఫెక్ట్) కు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుగుతుందని విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు పేర్కొన్నారు.విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని, ఆసక్తిని,ప్రాధాన్యతను ,ప్రాముఖ్యతను పెంచేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మానవ ప్రగతికి మూలం, అజ్ఞానపు చీకటిని తరిమే అస్త్రం సైన్స్ అని వివరించారు. మనలో సైన్స్ జిజ్ఞాసను, చైతన్యాన్ని, వెలుగును నింపాలని ఆకాంక్షించారు. ఊహలకు రెక్కలు తెచ్చి అంతులేని రోగాలు మొదలుకొని అంతరిక్ష రహస్యాల వరకు సైన్స్ ఔషధంగా పనిచేస్తుందన్నారు.ప్రశ్నలు రేకెత్తించడంలో, పరిశోధనలు చేయడంలో, సాంకేతిక కలలను సహకారం చేసేందుకు సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

# భగత్ వీడు తండాలో వానరానికి అంత్యక్రియలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**
మండలంలోని భగత్ వీడు తండా గ్రామంలో శుక్రవారం మృతి చెందిన వానరానికి(కోతి)తండా స్థానికులు అంత్య క్రియలు నిర్వహించారు. నిత్యం ఉదయం, సాయంత్రం కోతులు గ్రామంలో సంచరి స్తూ ఉంటాయి. ఈ క్రమంలో ఓ కోతి చనిపోయి పడి ఉంది. గమనించి స్థానికులు ఒకరు గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ లో ఫోటో పోస్ట్ చేయడంతో.. అందరూ అక్కడికి చేరుకున్నారు. వానరాన్ని ఆంజనేయునిగా భావించి డప్పు చప్పుళ్లతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామ ప్రజలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రతికుండగానే కార్డులు తొలిగింపు...!

**-26 ఏళ్ల క్రితం పెళ్లేయితే... కొత్త దంపతులు గా తొలిగింపు**
**-అధికారుల ప్రమేయం లేకుండా కార్డులు తొలిగింపు సాధ్యమా**
**-కార్డుల తొలిగింపు పై చోద్యం చూస్తున్న అధికార యంత్రాగం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



నిఘా నిద్రోతుంటే...నిర్లక్ష్యం పరుగులు తీస్తుంది... బ్రతికుండగానే రేషన్ కార్డులో పేరు తొలిగించారు..మరోక రెండు కుటుంబాలకు 26 ఏళ్ల క్రితం పెళ్లి అయితే.. నూతనంగా పెళ్లి అయిందని..కార్డును తొలిగించారు..ఇలా మూడు కుటుంబాలను ఆకారణంగా కార్డులు తొలిగించారు.ఇదేమని అడిగితే ఇటు అధికారులు..ఆటు డీలర్ సరైనా సమాధానం చెప్పటం లేదు...కార్డులు తొలిగించేందుకు ప్రభుత్వం కు చెందిన సైట్ ఓపెన్ చేయటం అధికారులు తప్ప మరెవరికి తెలియదు.ఈ విషయం పై అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తిన్నట్లుగా వ్యవహరిస్తోందని విమర్శలు వినవస్తున్నాయి... వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బెరవునిపల్లి గ్రామంలో వారం పది రోజుల్లోనే మూడు కుటుంబాలకు చెందిన ప్రభుత్వ రేషన్ కార్డులను తొలగించారు.కనీసం ఆ కుటుంబాలపై ఎవరో ఫిర్యాదు చేయలేదు... కార్డు వద్దని వారు దరఖాస్తు చేసుకోలేదు... ఎందుకు కార్డులు తీయాల్సి వచ్చిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇందుకు గల కారణాలు కూడా హాస్యస్పదంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన గరిడేపల్లి నరసయ్య బ్రతికుండగానే మృతి చెందినట్లుగా కార్డులో నుంచి పేరును తొలగించారు. మల్లెబోయిన వీరబాబుకు గత 26 ఏళ్ల క్రితం వివాహమైంది... వారికి ఇరువురు కుమార్తెలు ఉన్నారు. కానీ వారికి నూతనంగా వివాహం కావడం వలన కార్డును తీసేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా భార్యను పుష్ప కుటుంబం కూడా దాదాపు 25 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. వారిది అదే పరిస్థితి కార్డును రద్దు చేశారు. దీంతో గ్రామంలో రేషన్ కార్డులు ఉన్న వారు ఆందోళన చెందుతున్నారు. తమ కార్డు ఉందో లేదో తెలుసుకునేందుకు మీ సేవ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు.తమ కార్డులు ఎందుకు తీయాల్సి వచ్చిందో చెప్పాలని బాధితులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు.కానీ అధికారులు సర్ది చెప్పి పంపించి చేతులు దులుపుకున్నారని బాధితులు మండిపడుతున్నారు. ప్రభుత్వంకు సంబంధించి సైట్ను ఓపెన్ చేసి తొలగించాలంటే స్థానిక తహసిల్దార్ సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ అలా చేయకుండానే ఏకంగా కార్డులు తొలగించారంటే తాసిల్దార్ సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ అలా చేయకుండానే ఏకంగా కార్లు తొలగించారంటే తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. కాగా గ్రామంలో వలస వెళ్లిన వారి కుటుంబాలకు చెందిన వారికి, వివాహమై నాలుగైదు సంవత్సరాలు క్రితం వివాహమైన వారికి కూడా కార్డులు ఉన్నాయి. వారికి బియ్యం పంపిణీ జరుగుతుంది.తాము స్థానికంగా ఉన్న వారికి రద్దు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో రేషన్ కార్డులు తొలగింపులు... బియ్యం పంపిణీ పై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.ఈ విషయం పై తాసిల్దార్ జి మాణిక్ రావు ను వివరణ కోరగా... ఫిర్యాదులు అందాయని...విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

---

# కూసుమంచి విద్యా వికాస్‌లో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

**-ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టు వర్క్స్**

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**



శాస్త్ర,సాంకేతిక రంగాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆకళింపు చేసుకుంటూ ఉండాలని,అప్పుడే ఉన్నతంగా రాణించగలుగుతారని ప్రిన్సిపాల్ దార సోనియా అన్నారు. మండల కేంద్రంలోని విద్యా వికాస్ విద్యా నికేతన్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు,మనో వికాసానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని ఆమె వివరించారు.దీనిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్క్స్‌ను సొంతంగా తయారు చేసి,ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు, అతిథులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు శిజా డాన్,వెంకటరమణ, ఉషశ్రీ ,సరిత, ఉషారాణి, సునీత,సుకన్య,హసీనా, నాగలక్ష్మి,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నగరం లోని వివిధ గోశాలలకు శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి దాణా వితరణ కార్యక్రమం:-

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం నగరంలోని వివిధ గోశాలలకు మాఘ బహుళ అమావాస్య సందర్భంగా స్థానిక పెద్దలు, దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, మార్కెట్ వ్యాపారులు, మిత్రులు మరియు సేవా సమితి సభ్యుల దాతృత్వముతో రూ.52,,000/-ల విలువ గల గో దాణాను వితరణ చేయడం జరిగినది. స్థానిక గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాల వారికీ, కరిగిరి శ్రీ లక్ష్మి రంగనాధ స్వామి గోశాలకు మరియు ఖానాపురం లోని UPH కాలనీ లో వున్న స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గోశాల వారికీ దాతల పక్షనా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మి నరసింహా రావు గారు వితరణ చేయడమైనది. ఈ సేవా కార్యక్రమం లో సభ్యులు శ్రీ సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, పెనుగొండ సాయికుమార్, సుంకర యెల్లారావు, మోతుకూరి భద్రయ్య, జంగిలి రమణ, కుమ్మరకుంట్ల మురళీ, వంగవీటి శ్రీనివాసరావు, B. రమేష్, CH. పవన్, డోకుపర్తి నాగేశ్వర రావు, దాతలు శ్రీ పొట్టి ప్రసాద్ గారు, అర్వపల్లి పుల్లారావు గార్లతో పాటు వివిధ గోశాలల నిర్వాహకులు శ్రీ కేసా హనుమంతరావు, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, శ్రీ నరగిరినాధుని రామాచార్యులు గార్లు పై సేవా కార్యక్రమం లలో పాల్గొన్నారు.

# రెడీమెడ్ రంగంతో దుర్భరంగా మారిన దర్జీలు బ్రతుకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




రెడీమేడ్ రంగం ప్రవేశంతో దర్జీల బ్రతుకులు దుర్భరంగా మారాయని నవభారత్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెగ్గళం విశ్వనాథం ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.మిషన్ కనిపెట్టిన విలియమ్స్ చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టైలరింగ్ వృత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్న దర్జీల నేడు పనులు లేక పస్తులు ఉంటే పరిస్థితులు ఉన్నాయని వాపోయారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ను మంజూరు చేయాలన్నారు.వృత్తిని ప్రోత్సాహించేందుకు సబ్సీడీ రుణాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అప్పారావు. ఏపూరి హరిప్రసాద్, వెంకట్రావ్,దాదామియా, సుబ్బారావు,సత్యం జనారన్,మురళీ,శ్రీను సెదులు,గోవర్ధన్, వెంకటరత్నం,కాసిం, వెంకటి,విశ్వేశ్వరరావు, గౌస్ ,రఫీ మల్సూర్,రమేష్,ఉమర్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సైన్స్ దినోత్సవం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని వివిధ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం విజయవంతమైంది. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలను ఉపాధ్యాయులు పరిశీలించారు.ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ యం.పద్మావతి మాట్లాడుతూ...సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకను వెలికితీస్తుందని అన్నారు. ఈ సైన్స్ దినోత్సవం విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కొత్తకొత్తూరు లోని ఎస్ఎఫ్ఎస్ లో జాతీయ సైన్స్ దినోత్సవం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు పాల్గొన్నారు.

# టోల్ గేట్ వద్ద దివ్యాంగులు కు ఉపాధి అవకాశాలు కల్పించాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని పైనంపల్లి టోల్ గేట్ వద్ద దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ. చలమయ్య కోరారు. శుక్రవారం టోలేట్ వద్ద బాధ్యులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .మండలం లోని దివ్యాంగులకు అర్హత ను బట్టి టోల్ గేట్ లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.అదే విధంగా ఇరువైపులా కొంత స్థలం కేటాయిస్తే దివ్యాంగులు జీవనోపాధి కోసం చిరువ్యాపారాలు చేసుకుంటారని పేర్కొన్నారు.దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎన్.జీ.ఆర్. ఫౌండేషన్ కార్యాలయంలో వ్యాపార నైపుణ్యం శిక్షణ పొందిన దివ్యాంగులకు సర్టిపికెట్లను అందించారు. ఈ -కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొరివి వీరన్న, రామకృష్ణ,పాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్**

డీఎస్సీ 2024లో ఎంపికైన నూతన ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ ప్రారంభమైంది. 28-02-2025, 1-3-2025 3-3-25 వరకు శిక్షణ ఇస్తారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్పి రిక్కాబజార్ ఉన్నత పాఠశాల యందు శిక్షణ ఏర్పాటు చేశారు.

ఈ శిక్షణలో జిల్లాలోని మొత్తం మూడు వందల పదిమంది ఎస్జీటీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణలో పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశ నిర్మాణ క్రమం, విద్యా ప్రమాణాలు, అభ్యసన ఫలితాలు, బోధన వ్యూహాలు, బోధన ప్రణాళికలు, మూల్యాంకనం, సాంకేతిక వనరులు, రిజిస్టర్స్, రికార్డ్స్ పాఠశాలలో నిర్వహించే యాప్స్ పై అవగాహన కల్పిస్తారు. అన్ని సబ్జెక్టులలో పై అంశాలపై శిక్షణ ఇస్తారు ఈ శిక్షణా కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్గా కె.వి శైలజలక్ష్మి ఎంఈఓ ఖమ్మం అర్బన్ , కోర్స్ కోఆర్డినేటర్గా ఏ .ఎం. ఓ రవికుమార్ , స్టేట్ రిసార్ట్స్ పర్సన్ డి.కృష్ణారావు ఉన్నారు.







**శిక్షణా శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారి**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్పీలో జరుగుతున్న నూతన ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమిల్లా ఖాన్ డీఈఓ సోమశేఖర శర్మ సందర్శించారు నూతన ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారికి ప్రేమతో విద్యాబోధన చేయాలని సూచించారు. ఉద్యోగ విరమణ వరకు కూడా అలాగే ఉండాలని సూచించారు. పిల్లలకు వారి స్థాయికి అనుగుణంగా విద్యాబోధన చేయాలని, తల్లిదండ్రులను కూడా పిల్లలను ప్రతిరోజు బడికి పంపేలా ప్రోత్సహించాలని సూచించారు. కాబట్టి ప్రతి నూతన ఉపాధ్యాయులు నూతన ఉత్సాహంతో నిబద్ధతతో పని చేయాలని ప్రతి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**శిక్షణార్థులు అభిప్రాయాలు:**

ఎస్కే మతిన్ ఎస్జీటీ ఎంపీపీఎస్ వల్లభి ముదిగొండ మండలం: ఈ శిక్షణ ద్వారా నేను తరగతిగదిలో నిర్వహించే బోధనా విధానాలు తెలుసుకోవడం జరిగింది అలాగే పాఠ్యపుస్తకాలలో పాఠాలు వేటి ఆధారంగా ఏర్పాటు చేశారు, వాటిలోని నిర్మాణ క్రమం గురించి తెలుసుకున్నాను. ఈ శిక్షణ నాకు ఎంతగానో ఉపయోగపడింది.

**సి. హెచ్ స్నేహిత ఎస్జీటీ, ఎంపీపీస్ వంగవీడు మధిర ( మండలం):**

నేను టీచర్ వృత్తిలోనికి వచ్చి దాదాపు నాలుగు నెలలు అవుతుంది. ఈ నాలుగు నెలలు తరగతి గదిలో నేను నాకు తెలిసిన విధానాన్ని పాటించాను. ఈ శిక్షణతో పాఠ్యాంశాల బోధనా వ్యూ, ప్రణాళిక గురించి చెప్పారు అలాగే పాఠశాలలో నిర్వహించే మూల్యాంకన, పరీక్షల గురించి తెలుసుకున్నాను. మీ శిక్షణ నాకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

**డి కృష్ణారావు స్టేటస్ రిసోర్స్ పర్సన్:**

ఈ మూడు రోజుల శిక్షణలో నూతన ప్రాథమిక ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో తరగతి గది నిర్వహణ పాఠ్యాంశాల అవగాహన పరీక్షలు రిజిస్టర్లు రికార్డ్స్ ఆప్స్ పై శిక్షణ ఇస్తామన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు













**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఈరోజు సైన్స్ డే ని చాలా ఘనంగా నిర్వహించారు. పిల్లలు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేశారు. ఈ ప్రాజెక్టులన్నిటిని ప్రిన్సిపాల్ పాఠశాలలో ఒక చిన్న ప్రదర్శనశాలగా కనపరిచారు. దీనికి ముఖ్య అతిథులుగా జి .ఎల్లయ్య (రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్) , డాక్టర్ బాలస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు విద్య పట్ల ఆసక్తి కలిగే విధంగా కొన్ని మంచి మాటలు తెలిపారు . మన గొప్ప శాస్త్రవేత్త సర్ సి వి రామన్ గురించి, వారి గొప్పతనం గురించి తెలియజేశారు. అలాగే పిల్లలు అందరూ కూడా భవిష్యత్తులో ప్రయోజకులు కావడానికి ఎలాంటి కృషి చేయాలో తెలియ చేశారు. ప్రతి ఒక్కరూ కృషితో, పట్టుదలతో ఒక మంచి స్థాయికి చేరుకోవాలని తెలిపారు. మాట్లాడినా అనంతరం పిల్లల ప్రాజెక్టులను అతిథులు సందర్శించారు. ఇందులో ఎక్కువగా " వైర్లెస్ పవర్ ట్రాన్స్మిషన్ ఆన్ ఫ్యూచర్ రోడ్స్ ",రోబోటిక్ కార్","ఫైర్ అలారం"" మిస్సైల్ లాంచర్ ", " హైడ్రాలిక్ లిఫ్ట్ బ్రిడ్జ్ ", "డ్రిప్ ఇరిగేషన్ సిస్టం",బాగా ఆకట్టుకున్నాయి. ఇందుకుగాను పిల్లలందరినీ





అతిథులుఅభినందించారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ సైదు బాబు ,ప్రైమరీ ఇన్చార్జి హారిక, సైన్స్ అధ్యాపక బృందం , చంద్రశేఖర్ , నాగమల్లికా విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ఆహార పదార్థాల కల్తీ నివారణ శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవనమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. నిన్న నిర్వహించిన త్రివేణి ప్రైమరీ విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ కి మీ ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీ జగదీష్ గారు మరియు కృష్ణవేణి కాలేజీ ఐఐటి కెమిస్ట్రీ ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మణ్ గారు పాల్గొని చిన్నారులు చేసిన సైన్స్ నమూనాలను ఆసక్తి గా తిలకించారు. ఈ రోజు త్రివేణి హైస్కూల్ విద్యార్థులు చేసిన నమూనాలను చూడటానికి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కోఆర్డినేటర్ శ్రీ %జు%. వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నవని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు ఏమిటి ఎలా అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**





జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్ నందు విద్యార్థులు పలు రకాల సైన్స్ నమూనాలను తయారు చేసుకుని వచ్చి పాఠశాలలో ప్రదర్శించారు. తరగతి గదులే దేశ భవిష్యత్తుకు పునాదులంటూ ఓ మేధావి చెప్పిన మాటలను సాయి మెరిట్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు అక్షరాల నిజం చేస్తున్నారు. సాయి మెరిట్ హైస్కూల్ కరస్పాండెంట్ కందుల శంకరయ్య తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తల ఆలోచన విధానాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని తమకున్న వనరులతో ప్రయోగాలు చేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా మేధో శక్తి పెంపొందుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞాన ప్రతిభను వెలికి తీయడానికి సైన్స్ ఎక్స్ పో నిర్వహించామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల నమూనాలు వారి అభిరుచిని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ ప్రదర్శనలో జలచక్రం, సౌరశక్తి, వ్యర్థాల నిర్వహణ,నీటి కాలుష్యం, గాలి కాలుష్యం,నీటి శుద్ధీకరణ, ఆహారపు గొలుసు, బిందు సేద్యం,అడవుల నిర్మూలన మరియు అడవుల పెంపకం వల్ల నష్టాలు లాభాలు, వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, శ్రీనివాస్, నాగ బిక్షం,సుధాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.